# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు

విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టి. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

సంపుటి : 1 సంచిక : 325 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తాడేపల్లిగూడెం మంగళవారం 29 సెప్టెంబర్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 325 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM TUE 29 SEPTEMBER 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


# మంగళగిరిలో 372 మందికి ఇంటి పట్టాలు పంపిణీ

- కుంచనపల్లిలో 372 మందికి ఉచితంగా ఇంటి పట్టాలు పంపిణీ చేసిన మంత్రి నారా లోకేశ్
- ఇప్పటికే రెండు విడతల్లో 5,636 మందికి పట్టాలు అందించినట్లు వెల్లడి
- రూ.2 వేల కోట్ల విలువైన భూములకు ఆస్తి హక్కులు కల్పించినట్లు ప్రకటన
- వచ్చే ఏడాది 100 పడకల ఆసుపత్రి అందుబాటులోకి తెస్తామని హామీ
- 2029 నాటికి నియోజకవర్గంలోని అర్హులందరికీ పట్టాలు అందిస్తామని లోకేశ్ వెల్లడి



పెన్ పవర్ డెస్క్:మంగళగిరి నియోజకవర్గంలో 80 శాతం పట్టాల సమస్య పరిష్కారమైందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. కుంచనపల్లిలో 'మన ఇల్లు-మన లోకేశ్' కార్యక్రమంలో భాగంగా 372 మందికి ఉచితంగా ఇంటి పట్టాలను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజలు ఇచ్చిన మెజారిటీ కారణంగానే నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు సొంత నిధులు కూడా ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు."ఇప్పటికే రెండు విడతల్లో 5,636 మందికి పట్టాలు ఇచ్చి రూ.2 వేల కోట్ల విలువైన భూములకు ఆస్తి హక్కులు కల్పించాం. మంగళగిరిలో పునాది వేసిన ఈ కార్యక్రమాన్ని విశాఖ,

- మిగతా 2లో



## ఏనుగుల సంచారంపై డిప్యూటీ సీఎం పవన్ సమీక్ష

- చిత్తూరులో సంచరిస్తున్న ఏనుగులను అడవిలోకి మళ్లించాలని పవన్ కల్యాణ్ ఆదేశం
- ఆపరేషన్ కోసం ముసలమడుగు నుంచి కుంకీ ఏనుగులను తీసుకురావాలని సూచన
- పంట నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలని స్పష్టం
- మానవ-ఏనుగు ఘర్షణలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం

పెన్ పవర్ డెస్క్:చిత్తూరు జిల్లాలోని పలు గ్రామాల్లో సంచరిస్తూ ప్రజలను, రైతులను భయాందోళనలకు గురిచ ేస్తున్న ఏనుగుల గుంపును వెంటనే అడవిలోకి సురక్షితంగా మళ్లించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ఇందుకోసం ముసలమడుగు శిబిరం నుంచి కుంకీ ఏనుగులను రంగంలోకి దించాలని స్పష్టమైన సూచనలు జారీ చేశారు. సోమవారం పడిపుట్లబైలు సమీపంలో ఏనుగుల సంచారంపై అటవీ శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.గత 15 రోజులుగా 11 ఏనుగులతో కూడిన గుంపు, దాని నుంచి విడిపోయిన మరో రెండు ఏనుగులు పడిపుట్లబైలు పంచాయతీ పరిధిలోని పుండ్లవల్లపల్లి, నడింపల్లి, కొండకిందపల్లి గ్రామాల్లో సంచరిస్తున్నాయని అధికారులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఈ ఏనుగులు వ్యవసాయ పంటలకు తీవ్ర నష్టం కలిగిస్తుండటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, ఒక ఏనుగుల గుంపు రహదారి దాటి మంగళంపేట బీట్‌లోకి ప్రవేశించగా, మరో రెండు ఏనుగులు చిత్తూరు వైపు కదులుతున్నాయని

- మిగతా 2లో

## ప్రతిభకు ప్రోత్సాహం.. అంధుల క్రికెట్‌కు మంత్రి నారా లోకేశ్ భరోసా

- మంత్రి లోకేశ్‌తో సమావేశమైన భారత అంధుల క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ అజయ్ రెడ్డి
- ఏపీలో అంధుల క్రికెట్‌ను బలోపేతం చేయడంపై కీలక చర్చ
- క్రీడాకారులకు పూర్తి మద్దతు ఇస్తామని లోకేశ్ భరోసా
- అంధ క్రికెటర్ల కోసం ప్రత్యేక మైదానాలు ఏర్పాటు చేస్తామని హామీ
- వారి ప్రతిభ, సంకల్పానికి అండగా నిలుస్తామన్న మంత్రి

- మిగతా 2లో





## బంగాళాఖాతంలో మరో వాయుగుండం.. ఏపీకి వర్ష సూచన

- కోస్తాంధ్ర, రాయలసీమలో తేలికపాటి వర్షాల అంచనా
- గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం
- రానున్న 72 గంటల్లో బంగ్లాదేశ్ వైపు తీరం దాటే సూచన
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిక

- మిగతా 2లో




## తెలంగాణ స్థానికతపై సుప్రీంకోర్టు మరోసారి స్పష్టత

- నాలుగేళ్ల నిరంతర విద్య నిబంధన తప్పనిసరి అని పునరుద్ఘాటన
- స్థానికతను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన ధర్మాసనం
- రాష్ట్రపతి ఉత్తర్వులను, తెలంగాణ జీవోను సమర్థించిన న్యాయస్థానం

పెన్ పవర్ డెస్క్:తెలంగాణలో స్థానికత (లోకల్ స్టేటస్) అర్హత సాధించడానికి నాలుగేళ్ల నిరంతర విద్యాభ్యాస నిబంధన తప్పనిసరి అని సుప్రీంకోర్టు మరోసారి

- మిగతా 2లో

## జగన్ పాలనలో బీసీలకు ద్రోహం

- జగన్ పాలనలో బీసీలకు తీవ్ర ద్రోహం జరిగిందన్న మంత్రి కొల్లు రవీంద్ర
- బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తామని ప్రకటన
- 34 శాతం రిజర్వేషన్లను 24 శాతానికి కుదించారని వైసీపీ ప్రభుత్వంపై విమర్శ
- బీసీల అభ్యున్నతికి బడ్జెట్‌లో రూ.32,534 కోట్లు కేటాయించామని వెల్లడి
- కూటమి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల పునరుద్ధరణకు చిత్తశుద్ధితో ఉందని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:జగన్ ప్రభుత్వ హయాంలో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వారికి అన్ని విధాలా అండగా నిలుస్తోందని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. సోమవారం

- మిగతా 2లో

## 15 వేల ప్రమోషన్లు ఇచ్చాం.. ఇంకా ధర్నాలెందుకు?

### సచివాలయ ఉద్యోగుల డిమాండ్లపై మంత్రి స్వామి

- ఉద్యోగులను వైఎస్ జగన్ రెచ్చగొడుతున్నారని మంత్రి స్వామి ఆరోపణ
- అక్రమ ధర్నాలు, ఒత్తిళ్లు సహించేది లేదని హెచ్చరిక
- నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వడం సాధ్యం కాదని స్పష్టీకరణ
- రెండు క్యాజువల్ లీవులకు ఉన్నతాధికారుల అనుమతి అవసరం లేదన్న మంత్రి



పెన్ పవర్ డెస్క్:గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు ఇప్పటికే 15 వేల మందికి పైగా ప్రమోషన్లు ఇచ్చామని, సమస్యలు పరిష్కరిస్తున్న ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదని రాష్ట్ర మంత్రి డీఎస్‌బీవీ స్వామి స్పష్టం చేశారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు అక్రమంగా ధర్నాలు చేస్తే సహించేది లేదని

- మిగతా 2లో



## ఆరో తరగతికి త్రిభాషా విధానం నుంచి మినహాయింపు ఇవ్వాలి

పెన్ పవర్ డెస్క్: సీబీఎస్ఈ బోర్డు పరిధిలో ప్రస్తుతం 6వ తరగతి చదువుతున్న విద్యార్థులకు త్రిభాషా విధానం నుంచి మినహాయింపు ఇవ్వాలని సుప్రీం కోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. ఈ ఏడాది 7, 8, 9వ తరగతి విద్యార్థులకు కల్పించినట్లుగానే ఈ విధానం నుంచి ఆరో తరగతికి కూడా మినహాయింపు ఇవ్వాలని ఆదేశించింది. 2027 ఏప్రిల్ 1 నుంచి త్రిభాషా విధానాన్ని అమలు చేయాలని సూచించింది. సీబీఎస్ఈ త్రిభాషా విధానంలోని అంశాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా ఈ ఆదేశాలు జారీ చేసింది. అకస్మాత్తుగా సీబీఎస్ఈ భాషా విధానం మార్చడంపై సుప్రీం కోర్టు పలు ప్రశ్నలు లేవనెత్తింది. ఇప్పటికే ఇతర భాషలు ఎంచుకున్న విద్యార్థులు మధ్యలో మరో భాషకు మారాలంటే ఇబ్బంది పడే అవకాశం ఉందని అభిప్రాయపడింది. ఈ విషయంపై పిటిషన్ దాఖలు చేసిన పాఠశాలలను

- మిగతా 2లో

## యూపీఐ ఛార్జీలపై స్టేకు సుప్రీంకోర్టు నిరాకరణ.. అక్టోబర్ 15 నుంచి అమలు

- యూపీఐ లావాదేవీలపై 0.4% ఛార్జీల విధింపుపై స్టేకు సుప్రీంకోర్టు నిరాకరణ
- అక్టోబర్ 15 నుంచి కొత్త నిబంధనల అమలుకు మార్గం సుగమం
- రూ.2,000 దాటిన మర్చంట్ చెల్లింపులపై మాత్రమే ఈ ఛార్జీ వర్తింపు
- సాధారణ, వ్యక్తిగత లావాదేవీలపై ఎలాంటి ఛార్జీలు ఉండవని స్పష్టత
- ఛార్జీల విధింపుపై వివరణ ఇవ్వాలని కేంద్రం, ఆర్‌బీఐకి కోర్టు నోటీసులు

పెన్ పవర్ డెస్క్:యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా జరిపే నిర్దిష్ట లావాదేవీలపై 0.4% ఛార్జీలు విధించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై మధ్యంతర స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. అక్టోబర్ 15 నుంచి ఈ కొత్త నిబంధనలు అమల్లోకి రానున్న నేపథ్యంలో వాటిని నిలిపివేయాలని దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై నేడు విచారణ చేపట్టింది. ఈ నిర్ణయంతో షెడ్యూల్ ప్రకారమే కొత్త ఛార్జీల అమలుకు మార్గం సుగమమైంది.ప్రధాన న్యాయమూర్తి

- మిగతా 2లో



## హైదరాబాద్‌లో మళ్లీ చెడ్డీ గ్యాంగ్ కలకలం..

- హైదరాబాద్ మణికొండలో చెడ్డీ గ్యాంగ్ ప్రత్యక్షం
- అపార్ట్‌మెంట్‌లో చోరీకి పాల్పడి మహిళపై దాడి
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ముఠా సభ్యుల వీడియోలు
- కేసు దర్యాప్తునకు మూడు ప్రత్యేక పోలీస్ బృందాల ఏర్పాటు
- సెక్యూరిటీ గార్డుల పాత్రపై ఆరా తీస్తున్న పోలీసులు 2లో



## కాలుష్యంపై ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం.. నవంబర్ 1 నుంచి కఠిన నిబంధనలు

- ఢిల్లీలో వాయు కాలుష్య నియంత్రణకు ముందస్తు చర్యలు
- నవంబర్ 1 నుంచి రెట్టింపు కానున్న పార్కింగ్ ఛార్జీలు
- ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఆదేశాలు
- నిర్మాణ, కూల్చివేత పనులపై పూర్తిగా నిషేధం
- ఫిబ్రవరి 28 వరకు అమలులో ఉండనున్న నిబంధనలు

- మిగతా 2లో



## 'తాయ్ మామన్' పథకానికి శ్రీకారం.. మేనమామలా మారిన సీఎం విజయ్

- 'తాయ్ మామన్' గోల్డ్ రింగ్ పథకాన్ని ప్రారంభించిన సీఎం విజయ్
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో పుట్టిన శిశువులకు ఒక గ్రాము బంగారు ఉంగరం
- మధురై రాజాజీ ఆసుపత్రిలో చిన్నారులకు స్వయంగా ఉంగరాలు తొడిగిన సీఎం
- కొందరు చిన్నారులకు సంప్రదాయబద్ధంగా నామకరణం కూడా చేసిన విజయ్

- మిగతా 2లో



# ఏకలవ్య పాఠశాలల్లో 28 అతిథి ఉపాధ్యాయ పోస్టులు



- అక్టోబర్ 3, 6 తేదీల్లో ప్రత్యక్ష ఇంటర్వ్యూలు
- జాయింట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 28:**పోలవరం జిల్లాలోని ఆరు ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న అతిథి ఉపాధ్యాయ పోస్టులను తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పీజీటీ, టీజీటీ తదితర విభాగాల్లో మొత్తం 28 ఖాళీ పోస్టులను ప్రత్యక్ష ఇంటర్వ్యూల ద్వారా భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ నియామకాలు మార్చి 2027 వరకు లేదా జాతీయ గిరిజన విద్యార్థుల విద్యా సంఘం, న్యూఢిల్లీ ద్వారా క్రమబద్ధమైన సిబ్బందిని నియమించే వరకు మాత్రమే అమలులో ఉంటాయని తెలిపారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులకు ప్రదర్శనా తరగతులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

**అడ్డతీగల పాఠశాలలో 12 ఖాళీలు:**

ఇంగ్లీషు బోధకులు ఒకరు, రసాయన శాస్త్రం బోధకులు ఇద్దరు, భౌతిక శాస్త్రం బోధకులు ఇద్దరు, చరిత్ర బోధకులు ఒకరు, భూగోళ శాస్త్రం బోధకులు నలుగురు, కంప్యూటర్ శాస్త్ర బోధకులు ఇద్దరు చొప్పున మొత్తం 12 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటికి అక్టోబర్ 3వ తేదీ శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అడ్డతీగల ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలో ప్రత్యక్ష ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. వివరాలకు 7597846142 నంబరును సంప్రదించాలి.

**చింతూరు పాఠశాలలో 16 ఖాళీలు:**

కంప్యూటర్ శాస్త్ర బోధకులు ఆరుగురు, సంగీత బోధకులు ముగ్గురు, చిత్రకళ బోధకులు ఇద్దరు, పురుష క్రీడా ఉపాధ్యాయుడు ఒకరు, మహిళా క్రీడా ఉపాధ్యాయురాలు ఒకరు, సలహాదారు ఒకరు, వస్త్ర తయారీ విభాగంలో ఒకరు, సౌందర్యం--ఆరోగ్య సంరక్షణ విభాగంలో ఒకరు చొప్పున మొత్తం 16 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటికి అక్టోబర్ 6వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు చింతూరు ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలో ప్రత్యక్ష ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. వివరాలకు 9406503411 నంబరును సంప్రదించాలి. అభ్యర్థులు ఇంటర్వ్యూ జరిగే రోజున ఉదయం 8:30 గంటలకు హాజరై నమోదు చేసుకోవాలని సంయుక్త కలెక్టర్ సూచించారు. నమోదు సమయంలో అసలు ధ్రువపత్రాలు, పాస్‌పోర్టు పరిమాణం ఛాయాచిత్రాలు, అన్ని ధ్రువపత్రాల ఒక సెట్ నకలు ప్రతులను వెంట తీసుకురావాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం జాతీయ గిరిజన విద్యార్థుల విద్యా సంఘం అధికారిక వెబ్‌సైట్‌ను పరిశీలించాలని ఆయన సూచించారు.


# పెన్ పవర్

పోలవరం - ఏలూరు

తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి


# జిల్లాలో శాంతిభద్రతలపై పటిష్ఠ నిఘా పెట్టాలి



- నేరాల నియంత్రణకు చర్యలు చేపట్టాలి
- ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 28:**పోలవరం జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణపై పటిష్ఠ నిఘా ఏర్పాటు చేసి నేరాల సంఖ్యను తగ్గించేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి కోరారు. పోలవరం జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన కే. చక్రవర్తిని సోమవారం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ భాస్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు ఎస్పీ కే. చక్రవర్తిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం, జ్ఞాపికను అందజేశారు. అనంతరం జిల్లాలో శాంతిభద్రతలు, ప్రజల భద్రతకు సంబంధించిన పలు అంశాలపై స్నేహపూర్వకంగా చర్చించారు.

ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు పోలీసు శాఖ ప్రజలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. యువత చెడు మార్గాలకు ఆకర్షితులు కాకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. నేరాల నియంత్రణకు ప్రజల భాగస్వామ్యంతో కూడిన సమాజ ఆధారిత పోలీసింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి



- గ్రీవెన్స్, రెవెన్యూ క్లినిక్‌లో 125 అర్జీల స్వీకరణ
- జాయింట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 28:**ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని సత్వరమే పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లా జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్ తెలిపారు. సోమవారం రంపచోడవరం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాల్లో జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్, ఆర్డీవో కె. స్వాతి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ వారంలో ప్రజా సమస్యల వేదికకు సుమారు 100 అర్జీలు, రెవెన్యూ క్లినిక్‌కు 25 అర్జీలు కలిపి మొత్తం 125 అర్జీలు అందినట్లు తెలిపారు. భూ సమస్యలు, పింఛన్లు, గృహాల మంజూరు, విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు తదితర సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించినట్లు పేర్కొన్నారు. ప్రజా సమస్యల వేదికలో అర్జీల స్వీకరణ అనంతరం ప్రజల సంతృప్తి, అసంతృప్తిని తెలుసుకునేందుకు ప్రత్యేకంగా రెండు అభిప్రాయ పెట్టెలను ఏర్పాటు చేశామని, ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**విద్యుత్, తాగునీటి సమస్యలపై అర్జీలు**

రాజవొమ్మంగి గ్రామంలోని వెనుకబడిన తరగతుల వీధిలో తుఫాను కారణంగా రెండు విద్యుత్ స్తంభాలు విరిగిపోయి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని, వెంటనే కొత్త స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ పునరుద్ధరించాలని కనిగిరి దుర్గాప్రసాద్, తలగం శెట్టి నాగమణి, కె. ఈశ్వరమ్మ, ఎన్. సత్యనారాయణ కోరారు. అదే గ్రామంలోని వాల్మీకి పేటలో 170 కుటుంబాలకు పూర్తిస్థాయిలో తాగునీరు అందేలా నీటి నిల్వ ట్యాంకు ఏర్పాటు చేయాలని బి. శ్రీను, ఎం. చంద్రవలి, డి. దుర్గాభవాని అర్జీలు సమర్పించారు.

**రహదారి, పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని వినతి**

రాజవొమ్మంగి మండలం చిన్న రేలంగిపాడు గ్రామం నుంచి లక్కవరపాడు మీదుగా రాజుపేట వరకు సుమారు ఆరు కిలోమీటర్ల రహదారికి మరమ్మతులు చేపట్టాలని గ్రామస్థులు కోరారు. గ్రామంలోని 230 మంది ఓటర్లు అమ్మిరేకుల పోలింగ్ కేంద్రానికి సుమారు 10 కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తున్నందున చిన్న రేలంగిపాడు లేదా బదనంపల్లి గ్రామంలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని కినపర్తి రాజబాబు, తూపూడి రాజబాబు, వజ్రకాయల అప్పారావు అర్జీ సమర్పించారు.

మారేడుమిల్లి మండలం చక్లవాడ పంచాయతీలోని పొట్లవాడ గ్రామంలో భారీ వర్షాలకు కల్వర్టు కొట్టుకుపోయి రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయని, వెంటనే కల్వర్టు నిర్మించాలని దూడ సుజ్ఞాన రాజు, దూడ పూర్ణ ప్రసాద్ కోరారు. వై. రామవరం మండలం చింతకర్రపాలెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎదురుగా ఉన్న రెండు కల్వర్టులు శిథిలావస్థకు చేరుకున్నాయని, వాటికి మరమ్మతులు చేపట్టాలని బాకూరి చిన్నబ్బాయి, ముర్ల చిన్నారావు అర్జీలు సమర్పించారు.

**నిర్ణీత గడువులో సమస్యలు పరిష్కరించాలి**

ప్రజలు సమర్పించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిబంధనల మేరకు సమస్యలను పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అర్జీలపై తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులో పరిష్కరించాలని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు రుక్మంగదయ, షేక్ మహమ్మద్ షరీఫ్, డీఆర్‌డీఏ పీడీ డాక్టర్ దాసరి రత్నాకరరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్, జిల్లా విద్యాశాఖ అధికారి జి. శ్రీరామ్ మూర్తి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దేవదానం, డీసీహెచ్ఎస్ సాంబశివరావు, డీపీఓ గొర్లె భాస్కరరావు, డ్వామా పీడీ రాంప్రసాద్, పీహెచ్ఓ నరేంద్రకుమార్, జిల్లా మత్స్యశాఖ అధికారి దిల్షాద్, జిల్లా మలేరియా అధికారి భాస్కరరావు, కార్యనిర్వహణ ఇంజనీర్లు ఐ. శ్రీనివాసరావు, అచ్యుతాచారి, రవికుమార్, రాఘవరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# రంప యర్రంపాలెం గ్రామంలో వైభవంగా అంగన్వాడీ పోషణ్ మహా మహోత్సవం ప్రారంభం.





**పిల్లల పోషణే దేశ భవిష్యత్తు సూపర్వైజర్ ఇందిరా రాణి**

**గోకవరం పెన్ పవర్ సెప్టెంబర్ 28 :-**మూడు సంవత్సరాల లోపు ప్రతి చిన్నారి అంగన్వాడీ కేంద్రంలోనే ఉండాలి. ఆటపాటలతో పాటు సంపూర్ణ పోషణ అందించడమే మనందరి బాధ్యత" అని తంటికొండ సెక్టార్ ఐసీడీఎస్ సూపర్వైజర్ పెనుగొండ ఇందిరా రాణి పిలుపునిచ్చారు. సోమవారం గోకవరం మండలం రంపయర్రంపాలెం గ్రామ ప్రధాన అంగన్వాడీ సెంటర్ లో 9వ జాతీయ పోషణ్ మహా మహోత్సవాన్ని తంటికొండ సెక్టార్ పరిధిలో అత్యంత వైభవంగా ప్రారంభించారు. హమారీ అంగన్వాడీ – హమారీ జిమ్మేదారీ" (మన అంగన్వాడీ – మన బాధ్యత) అనే థీమ్ తో ఈ కార్యక్రమం సూపర్వైజర్ ఇందిరా రాణి అన్నారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ ఇందిరా రాణి మాట్లాడుతూ ఈ పోషణ్ మహా కార్యక్రమం సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 7వ తేదీ వరకు మండలంలోని వివిధ అంగన్వాడీ సెంటర్లలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఒక్కొక్క సెంటర్ లో మూడు రోజుల పాటు పోషకాహార ప్రదర్శన, బాలింతలకు, గర్భిణీలకు అవగాహన కార్యక్రమాలు, పిల్లలకు బరువు, ఎత్తు పరీక్షలు, రక్తహీనత పరీక్షలు నిర్వహిస్తామన్నారు. తల్లి గర్భం దాల్చినప్పటి నుండి బిడ్డకు రెండు సంవత్సరాలు వచ్చే వరకు ఉన్న1000 రోజులు బిడ్డ జీవితానికి పునాది అని, ఈ సమయంలో ఇచ్చే పోషకాహారం, చిరుధాన్యాలు,ఆకుకూరలు,పాలు,గుడ్లు ఎంతో ముఖ్యమని ఆమె వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ పంచాయతీ కార్యదర్శి షకీలా మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి తల్లి అంగన్వాడీ సేవలను వినియోగించుకోవాలని కోరారు. తంటికొండ సెక్టార్ అంగన్వాడీ లీడర్స్ భాస్కరం, రత్నం,గ్రామ సచివాలయ మహిళా సంరక్ష కార్యదర్శి (గ్రామ మహిళా పోలీస్) అన్నపూర్ణ హాజరై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు తాడేపల్లి బుజ్జమ్మ, కాకర కృష్ణవేణి, బత్తిన మైధిలి, గంట అమ్మాణి లతో పాటు 25 అంగన్వాడీ సెంటర్ల కార్యకర్తలు, సహాయకులు, గ్రామ మహిళలు,చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ పోషణ్ మహా మహోత్సవం సోమ, మంగళ, బుధవారాల్లో మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, చివరి రోజున పోషకాహార వంటకాల ప్రదర్శన ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

# గోకవరం లోఆల్బెండజోల్ మాత్రలు 98% పంపిణీ డాక్టర్ తిరన్.



**గోకవరం పెన్ పవర్ సెప్టెంబర్ 28:-** గోకవరం మండలం నందు పి.హెచ్.సి జి.కొత్తపల్లి పరిధిలో గల అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్,కళాశాలలలో నులిపురుగుల నివారణా దినోత్సవం డా.తిరన్ ఆధ్వర్యంలో 98% సక్సెస్ అయిందని వైద్య సిబ్బంది తెలిపారు.సందర్భంగా వైద్య సిబ్బంది ఆల్బెండజోల్ 14,348 మాత్రలు పంపిణీ చేసారు.పి .హెచ్ సి.వైద్యులు డా.తిరన్, డా.నిఖిత పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరుపబడినది.ఈ సందర్భం గా కార్యక్రమాన్ని జిల్లా న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డా .హారిక,డి.పి.ఎమ్.ఓ.వీర్రాజు తనిఖీ చేశారు. గోకవరం నందు ఠాణా సెంటర్ నందుగల అంగన్వాడీ సెంటర్ ను తనిఖీ చేసి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ పరిశీలించి పలు సూచనలిచ్చారు.అనంతరం లెప్రసి సర్వే కార్యక్రమాన్ని ఇంటింటికీ మార్కింగ్ విధానాన్ని,సర్వే విధానాన్ని పరిశీలించారు.మరియు హై స్కూల్ నందు లెప్రసీ లక్షణాలు మరియు చికిత్స వానిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు.గోకవరం అచ్చియ్యపేట నందుగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు డివార్మింగ్ డే కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈకార్యక్రమంలో డా.హారిక,డా.నిఖిత, ఇంచార్జ్ హెచ్.ఎమ్.కె.కుచలకుమారి, డి.పి.ఎమ్.ఓ వీర్రాజు, సి.సి.ఎమ్.వీర్రాజు పిల్లలకు టాబ్లెట్స్ పంపిణీ చేసారు.వైద్య సిబ్బంది అనూష,ప్రభావతి,పవన్, రమణ,మట్ట.శ్రీనివాస్,ఆశాలు శ్రీదేవి,రాణి పాల్గొన్నారు.ఈ రోజు 98% మాత్రలు వేసినట్లు అనగా 14,348 మందికి పంపిణీ చేసినట్లు డా.తిరన్ మీడియాకు తెలిపారు.

# బాలికలు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని విద్యను అభ్యసించాలి

**ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సేవ చేయాలి**

**చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచాలి**

**గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల సందర్శనలో పోలవరం జిల్లా ఎస్పీ కే.చక్రవర్తి**



**గంగవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 28:**గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న బాలికలు చిన్ననాటి నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, క్రమశిక్షణతో కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పోలవరం జిల్లా ఎస్పీ కే.చక్రవర్తి పిలుపునిచ్చారు. విద్య ద్వారా మంచి భవిష్యత్తును నిర్మించుకోవడంతో పాటు ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో స్థిరపడి ప్రజలకు మెరుగైన సేవలు అందించే స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను సోమవారం పోలవరం జిల్లా ఎస్పీ కే.చక్రవర్తి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ, తరగతి గదులు, వసతి గృహాన్ని పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను స్వయంగా తెలుసుకున్నారు. అనంతరం ఆశ్రమ పాఠశాలలోని బాలికలతో కొద్దిసేపు ఆత్మీయంగా మాట్లాడి వారి విద్యాభ్యాసం, ఆసక్తులు, భవిష్యత్తు లక్ష్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.

**ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి**

ఈ సందర్భంగా ఎస్పీ కే.చక్రవర్తి మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, ఈ దశలోనే మంచి అలవాట్లు, క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదలను అలవర్చుకోవాలని సూచించారు. చదువుపై పూర్తి దృష్టి సారించి ఉపాధ్యాయులు చెప్పే విషయాలను శ్రద్ధగా నేర్చుకోవాలని, సందేహాలను నివృత్తి చేసుకుంటూ నిరంతరం జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు. జీవితంలో తాము ఏ స్థాయికి చేరుకోవాలనుకుంటున్నారో ముందుగానే లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ దిశగా కష్టపడి పనిచేయాలని బాలికలకు సూచించారు. ఉన్నత విద్యను అభ్యసిస్తే అనేక అవకాశాలు అందుబాటులోకి వస్తాయని, ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత స్థాయి బాధ్యతలు చేపట్టి సమాజానికి, ప్రజలకు సేవ చేసే అవకాశం లభిస్తుందని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టేలా విద్యార్థులు కష్టపడి చదవాలని అన్నారు.

**చదువుతో పాటు క్రీడలకూ ప్రాధాన్యం**

విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడల్లోనూ చురుగ్గా పాల్గొనాలని ఎస్పీ సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. పాఠశాలలో అందుబాటులో ఉన్న క్రీడా అవకాశాలను సద్వినియోగం చేసుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభను చాటాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వాలీబాల్ క్రీడాకారిణులను ప్రోత్సహిస్తూ వారికి అవసరమైన వాలీబాల్ కిట్లను ఎస్పీ కే.చక్రవర్తి అందజేశారు. క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.గజేంద్ర కుమార్, గంగవరం సబ్ ఇన్‌స్పెక్టర్ ఎస్.వెంకయ్య, పోలీసు సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్.సత్యవతి, డిప్యూటీ వార్డెన్ లావణ్య, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# డైట్ బాలుర హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి






**ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నూతన భవనం నిర్మించాలి**

**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఐటీడీఏ ఎదుట విద్యార్థుల నిరసన**

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 28:**డైట్ బాలుర హాస్టల్‌లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం ఐటీడీఏ కార్యాలయం ఎదుట విద్యార్థులు నిరసన చేపట్టారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కంభం ప్రసన్నకుమార్ మాట్లాడుతూ డైట్ బాలుర హాస్టల్‌లో మౌలిక సదుపాయాలు సరిగా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. హాస్టల్‌లో సెప్టిక్ ట్యాంక్ లేకపోవడంతో మూత్ర విసర్జన వ్యర్థాలు నేరుగా డ్రైనేజీలోకి వెళ్తున్నాయని, దీంతో హాస్టల్ పరిసరాల్లో తీవ్ర దుర్వాసన నెలకొంటోందని అన్నారు. ఒకే ప్రదేశంలో విద్యార్థులు నివాసం ఉండటం, భోజనం చేయడం, వంట చేయడం వల్ల పరిశుభ్రత సమస్యలు తలెత్తుతున్నాయని, డ్రైనేజీని కూడా విద్యార్థులే శుభ్రం చేసుకోవాల్సి వస్తోందని పేర్కొన్నారు. తక్షణమే సెప్టిక్ ట్యాంక్ నిర్మించాలని డిమాండ్ చేశారు. హాస్టల్‌లో తాగునీరు, వాడుక నీటి సమస్య తీవ్రంగా ఉందని, విద్యార్థులందరూ ఒకేసారి స్నానాలు చేసేందుకు తగినంత నీరు అందుబాటులో లేకపోవడంతో కళాశాలకు వెళ్లే సమయంలో ఆలస్యం అవుతోందన్నారు. నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు. హాస్టల్ గ్రౌండ్‌లో రాత్రి వేళల్లో లైటింగ్ సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. హాస్టల్ వెలుపలి నుంచి లోపలికి వెళ్లేందుకు ఫుట్‌పాత్ ఏర్పాటు చేయాలని కోరారు.

**డిగ్రీ కళాశాలకు నూతన భవనం అవసరం**

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రస్తుతం వినియోగిస్తున్న పాత భవనం శిథిలావస్థకు చేరిందని ప్రసన్నకుమార్ తెలిపారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని నూతన భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లీష్ సబ్జెక్టులకు అధ్యాపకులు లేకపోవడంతో విద్యార్థులు ఆన్‌లైన్ తరగతులపై ఆధారపడాల్సి వస్తోందన్నారు. పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆయా సబ్జెక్టులకు వెంటనే అధ్యాపకులను నియమించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

**జూనియర్ కళాశాల విద్యార్థులకు హాస్టల్‌లోనే భోజనం**

ఇంటర్మీడియట్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు హాస్టల్ నుంచి కళాశాలకు వచ్చి తిరిగి మధ్యాహ్న భోజనం కోసం హాస్టల్‌కు వెళ్లి రావాల్సి వస్తోందని తెలిపారు. హాస్టల్ దూరంగా ఉండటంతో విద్యార్థులు ప్రయాణంలోనే ఎక్కువ సమయం వెచ్చిస్తూ అలసటకు గురవుతున్నారని అన్నారు. డే స్కాలర్ విద్యార్థులకు అందిస్తున్న విధంగానే జూనియర్ కళాశాలలో చదువుతున్న హాస్టల్ విద్యార్థులకు కూడా కళాశాలలోనే మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రసాద్, లోవరాజు, భాస్కర్, క్రాంతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నిర్మూలనతో ఆరోగ్యవంతమైన బాలల భవిష్యత్తు

- డీ-వార్మింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, జేసీ ప్రశాంత్‌కుమార్
- జిల్లాలో తొలిరోజే 54,372 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ





**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 28:**పిల్లల ఆరోగ్య పరిరక్షణతో పాటు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని జిల్లాలో సోమవారం ప్రారంభించారు. రంపచోడవరం జిల్లా కేంద్రంలోని ఎం.పి.పి. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాన్ని ఎస్టీ లెజిస్లేటివ్ కమిటీ చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, జిల్లా జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్ లాంఛనంగా ప్రారంభించారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, కళాశాలల్లో 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు మధ్యాహ్న భోజనం అనంతరం ఆల్బెండజోల్ 400 మిల్లీగ్రాముల మాత్రలను పంపిణీ చేశారు. జిల్లాలో 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలు మొత్తం 87,751 మంది ఉండగా, సోమవారం 54,372 మంది పిల్లలకు, అంటే 62 శాతం మందికి మాత్రలు అందించారు. రంపచోడవరం డివిజన్‌లో కార్యక్రమం నిర్వహించగా, వరదల పరిస్థితుల దృష్ట్యా చింతూరు డివిజన్‌లో డీ-వార్మింగ్ కార్యక్రమాన్ని అక్టోబర్ 1వ తేదీకి వాయిదా వేశారు.

**పిల్లల ఆరోగ్యానికి డీ-వార్మింగ్ కీలకం**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి మాట్లాడుతూ పిల్లల ఆరోగ్య పరిరక్షణలో నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం ఎంతో కీలకమన్నారు. నులిపురుగుల కారణంగా పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం, నీరసం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న డీ-వార్మింగ్ కార్యక్రమాన్ని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లలు క్రమం తప్పకుండా చేతులను శుభ్రంగా కడుక్కోవడంతో పాటు మరుగుదొడ్లను వినియోగించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతపై చిన్నారుల్లో అవగాహన పెంచడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలను నివారించవచ్చున్నారు.

**ఒక్క చిన్నారి కూడా మిగలకుండా చర్యలు**

జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండు దశల్లో డీ-వార్మింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. సోమవారం మాత్రలు తీసుకోని పిల్లల కోసం అక్టోబర్ 5న ప్రత్యేక మాప్‌అప్ కార్యక్రమాన్ని నిర్వహించి, ఏ ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వరదల పరిస్థితుల కారణంగా చింతూరు డివిజన్‌లో వాయిదా పడిన కార్యక్రమాన్ని అక్టోబర్ 1న నిర్వహించనున్నట్లు జేసీ వెల్లడించారు. మాత్రల పంపిణీతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, మరుగుదొడ్ల వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని అధికారులను, ఉపాధ్యాయులను ఆదేశించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ కె. ఉమా, ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నాగార్జున, ఆర్‌బీఎస్‌కే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుభాష్, మేనేజర్ సతీష్, పీహెచ్‌సీ సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డిగూడెంఅంగన్,వాడిలో ఘనంగా అంగన్,వాడి ఉత్సవం




**వి.ఆర్.పురం పెన్.పవర్.సెప్టెంబర్.28:** వి.ఆర్.పురం,కూనవరం,మండలాలకుసంబంధిత ఐ.సి.డి.ఎస్.ప్రాజెక్టుఅధికారి. వి.మల్లికఆధ్వర్యంలో ఘనంగాఅంగన్, వాడిఉత్సవంనిర్వహించడంజరిగింది. కేంద్రప్రభుత్వంనుండివచ్చేపథకాలు పి.ఎం.ఎం.వి.వై మిషన్,వాత్సల్య,మిషన్, శక్తి,సాక్ష్యఅనేపథకాలు ద్వారాఅందిస్తున్న, విషయాలనుఅంగన్వాడీవర్క్ లకుతెలియజేశారు. అంగన్,వాడిఉత్సవంసందర్భంగాబి.జె.పి.జిల్లా కార్యదర్శి బొర్రా కామేశ్వరి మాట్లా డుతూఅర్హత ఉన్న ప్రతి గర్భిణీ, బలింతతల్లి,తల్లిని లేదాతండ్రిని, కోల్పోయినపిల్లలుకేంద్ర ప్రభుత్వం అందిస్తున్నపథకాలను,మండలప్రజలందరూసద్వినియోగంచేసుకోవాలని,కోరా రు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు,స్త్రీలుబాలింతలు ,కిశోరబాలికలు,గ్రామ స్థులు, తదితరులుపాల్గొన్నారు.

## కూటమిగెలుపించే లక్ష్యంగా బి.జె.పి.పార్టీకార్యకర్తలు పనిచేయాలి.



**వి.ఆర్.పురం పెన్.పవర్.సెప్టెంబర్.28:** కూటమిగెలుపించేలక్ష్యంగా బి.జె.పి.పార్టీకార్యకర్తలు పనిచేయాలని, బి.జె.పి.పార్టీజిల్లాప్రధానకార్యదర్శిడి. వి.ఎస్.రమణారెడ్డి పిలుపునిచ్చారు. మండలంలో రానున్నస్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తూ,ప్రజావ్యతిరేక పాలనసాగి స్తున్న,కొన్నిదుష్టశక్తులను ఓడించాలని,బిజెపి,టిడిపి, జనసేన ,కూటమినుగెలిపించాలని,కోరారు. మండల ం లోని,నిర్వహించిన, సమావేశంలోబిజెపిపార్టీమండల నాయకులుమాట్లాడారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నుండిమనమండలానికి భారీగానిధులువస్తున్న, నేపథ్యంలోస్థానికంగా ఉన్నఅధికారశక్తులు,అభివృద్ధి పనులను అడ్డుకుంటూ నిధులుఖర్చుకాకుండా చేస్తు న్నాయని,ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి, మరియుమిత్రపక్షాలఅభ్యర్థులను గెలిపిస్తేగిరిజన, గిరిజనేతర,పేదలందరికీ సంక్షేమం,అభివృద్ధిఅందించి, చూపిస్తామని,నాయకులుస్పష్టం చేశారు. పోలవరం నిర్వాసితులకు, కూటమిప్రభుత్వమే పూర్తిన్యాయం చేస్తుందని, హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీసీనియర్,నాయకులు పాయంవెంకయ్యమాట్లా డుతూ పోలవరంగిరిజన, గిరిజనేతరనిర్వాసితులను కొన్నిదుష్టశక్తులు బెదిరిస్తూ,వారిభూముల్లోజండాలు పాతిభయాందోళనలకుగురిచేస్తున్నాయని, ఎన్నికల్లో తగినబుద్ధిచెప్పి, ఓడించాలని,పిలుపునిచ్చారు . ఈకార్యక్రమంలోబి.జె.పి.పార్టీ మండలఅధ్యక్షులు ముత్యాల రాంబాబు, బిజె.పి.పార్టీ సీనియర్,నాయకులు కడుపు వెంకటరమణ,జిల్లామాజీ అసెంబ్లీ కో-కన్వీనర్,కారం దారయ్య,గిరిజన మోర్చాజిల్లా అధ్యక్షులుతుర్రంఅశోక్ కుమార్,గిరిజన మోర్చాడివిజన్,నాయకులు సొంది నాగేశ్వరరావు,తుర్రంవెంకటనారాయణ,మండల ప్రధానకార్యదర్శి ఉయికరత్తయ్య,కడుపురాజేంద్ర, కార్యకర్తలు,తదితరులుపాల్గొన్నారు.

## వంద మంది దివ్యాంగులకు ఉచిత కొలతల శిబిరం



**తాళ్ళపూడి, పెన్ పవర్, సెప్టెంబర్ 28:**తాళ్లపూడి మండల కేంద్రంలో చిడిపి దేవోక్తి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగుల కోసం ఉచిత కొలతల శిబిరాన్ని నిర్వహించారు. 'సమాజమే మా కుటుంబం' అనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం తాళ్లపూడిలోని డాక్టర్ మూర్తి ఆసుపత్రి అయిన మంగన్న సర్జికల్ అండ్ మెటర్నిటీ నర్సింగ్ హోమ్ నందు జరిగింది. ఈ శిబిరంలో సుమారు వంద మంది దివ్యాంగులకు కృత్రిమ అవయవాల కోసం కొలతలు తీసుకున్నారు. బెంగళూరుకు చెందిన వైద్యుల పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో, ప్రమాదాల్లో అవయవాలు కోల్పోయిన వారికి, పోలియో బాధితులకు వారి అవసరాలను బట్టి ఖచ్చితమైన కొలతలు తీసుకున్నారు. వీరికి సాఫ్ట్ లైనర్ తో కూడిన జైపూర్ లెగ్స్, కాలిపర్స్ ఉచితంగా తదితరాలను పూర్తిగా అందించనున్నారు. దాతల సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా కొలతలు ఇచ్చిన వారికి నెల రోజుల లోపు కృత్రిమ అవయవాలను అమర్చుతామని నిర్వాహకులు తెలిపారు. 'దివ్యాంగులను నడిపించే మనస్సు, వారి చిరునవ్వే మా సంస్థ లక్ష్యం' అని ట్రస్ట్ ప్రతినిధులు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహిస్తామని డాక్టర్ మూర్తి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవోక్తి ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ ప్రత్తిపాటి నాగరాజు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు జోడాల వెంకటేశ్వరరావు, మణిమెల అంకబాబు, రామంచ ప్రవీణ్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో పీజీఆర్ఎస్ లో వచ్చిన ఫిర్యాదులు 25



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, సెప్టెంబర్ 28:**రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక " కార్యక్రమాన్ని తూర్పుగోదావరి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డి.నరసింహ కిషోర్ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వారి సమస్యలని తెలుసుకుని, నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి, ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు ఎస్పీ(అడ్మిన్) పాటిల్ దేవరాజ్ మనీష్, పలు పిటిషన్లను పరిశీలించి, బాధితులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొన్నారు. సోమవారం జరిగిన పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం" కార్యక్రమానికి 25 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు, ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు కలవు.

## స్వర్ణ భారతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవం





**కొవ్వూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 28:**ధర్మవరంలోని స్వర్ణ భారతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో సోమవారం జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మలకపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుచందన, హెల్త్ అసిస్టెంట్ కిషోర్, ధర్మవరం గ్రామ ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎం పద్మజ, ఆశా వర్కర్లు లక్ష్మి, కుమారి, బేబీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, భోజనం ముందు, భోజనం చేసిన తర్వాత పాటించాల్సిన పరిశుభ్రతా పద్ధతులపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా సరైన పద్ధతిలో చేతులు కడుక్కోవడం వల్ల అనేక రకాల అనారోగ్యాలను నివారించవచ్చని ఆరోగ్య సిబ్బంది విద్యార్థులకు వివరించారు. అనంతరం జాతీయ నులిపురుగు నివారణ కార్యక్రమంలో భాగంగా భోజనం అనంతరం విద్యార్థులకు ఆరోగ్య సిబ్బంది సూచనల మేరకు ఆల్బెండజోల్ 400 మిల్లీ గ్రాముల మాత్రను నమిలి మింగే విధంగా అందించారు. ఈ కార్యక్రమం స్కూల్ కరస్పాండెంట్ పేరిచర్ల రామకృష్ణ రాజు, ప్రిన్సిపల్ పద్మ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడింది. విద్యార్థుల్లో ఆరోగ్యం, పరిశుభ్రత, వ్యక్తిగత బాధ్యతపై అవగాహన పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.

# సేవా సంకల్ప్ అభియాన్‌లో ప్రతిభా పోటీలు




**చాగల్లు, పెన్ పవర్, సెప్టెంబర్ 28:**చాగల్లు గ్రామంలోని జైపూర్ షుగర్ ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న ఎస్.వి.ఆర్.కె. విద్యాలయంలో మండల స్థాయి సేవా సంకల్ప్ అభియాన్ -- వికసిత్ భారత్ 2047 కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన తదితర పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఎం.జె.సత్యానంద్ మాట్లాడుతూ.. మండల స్థాయి పోటీల్లో 14 ప్రైవేట్ పాఠశాలలు, 7 జెడ్పీ పాఠశాలలు పాల్గొన్నట్లు తెలిపారు. పోటీలకు ఊనగట్ల హైస్కూల్ హెచ్‌ఎం రమణను న్యాయనిర్ణేతగా నియమించినట్లు చెప్పారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన 15 మంది విజేతలను ఎంపిక చేసి, అక్టోబర్ 1న ఎస్‌కేవీటీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో నిర్వహించే జిల్లా స్థాయి పోటీలకు పంపనున్నట్లు ఎంఈఓ తెలిపారు.ఎస్.వి.ఆర్.కె. స్కూల్ ప్రిన్సిపాల్ నందిగం వెంకట రామారావు మాట్లాడుతూ.. మండల స్థాయి పోటీలను తమ పాఠశాలలో నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు విద్యతో పాటు ఇలాంటి పోటీలు నిర్వహించడం ద్వారా వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయవచ్చని అన్నారు. విజేతలను ప్రోత్సహించడం ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు మంచి పునాది ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఊనగట్ల హైస్కూల్ హెచ్‌ఎం రమణ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. దేశ భవిష్యత్తుకు విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఎస్.వి.ఆర్.కె స్కూల్ ప్రెసిడెంట్ ఆళ్ల శివకుమార్ మాట్లాడుతూ.. పోటీలకు హాజరైన విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను పాఠశాల తరఫున ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులకు ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలను తమ పాఠశాలలో నిర్వహిస్తే, అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్.వి.ఆర్.కె. స్కూల్ ట్రెజరర్ శ్రీహరి, స్కూల్ హెచ్‌ఎం శ్రీనివాస్,ఎమా= వివిఎస్‌ఆర్ ప్రసాద్, నాగేశ్వరరావు, కలవలపల్లి హైస్కూల్ పిఈటి లలిత రాజేష్,ఎస్.వి.ఆర్.కె పిఈటి ఎం.శ్రీనివాస్, రాజరాజేశ్వరి, మాతృశ్రీ, జయంతి విద్యానికేతన్, శ్రీ భారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్, చిల్డ్రన్ గార్డెన్, సూర్య పబ్లిక్ స్కూల్ తదితర పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

## పాస్టర్ల సమస్యలపై ఎమ్మెల్యే శిరీషాదేవి కి వినతి పత్రం అందజేసిన ఫెలోషిప్ నాయకులు..



**అడ్డతీగల, పెన్ పవర్, సెప్టెంబర్ 29,**సోమవారం పోలవరం జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల. శిరీషాదేవి ని వట్టిగడ్డలో క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా ప్రెసిడెంట్ రెవ. ఎం. నిస్సికుమార్, జనరల్ సెక్రటరీ రెవ. కె. జెకర్యా, ట్రెజరర్ రెవ. ఎం. విక్టర్ ఇమ్మానుయేల్‌తో పాటు పలువురు పాస్టర్లు ఎమ్మెల్యేను కలిసి జిల్లాలో పాస్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. పాస్టర్ల సమస్యలను సానుకూలంగా విన్న ఎమ్మెల్యే శిరీషాదేవి, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించడంతో పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు, పాస్టర్లు హర్షం వ్యక్తం చేశారు.

## పోలవరం నిర్వాసితుల హక్కుల కోసం సిపిఎం ఉద్యమం...

- సీపీఎం బైక్ ర్యాలీకి పిలుపు
- అక్టోబర్ 5 నుంచి 4 మండలాల్లో



**కూనవరం,పెన్ పవర్,సెప్టెంబర్ 28.** పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల స మస్యల పరిష్కారం కోసం సీపీఎం ఆధ్వర్యంలో అక్టోబర్ 5 నుంచి 4 మండలాల పరిధిలో ద్విచక్ర వాహ న యాత్ర నిర్వహించనున్నట్లు సీపీఎం నాయకులు ప్రకటించారు.
భూములు,పరిహారం,ఆర్అండ్ఆర్ ప్యాకేజీ,పునరావాసం,రోడ్లు,గిరిజ నుల హక్కుల సాధన ప్రధాన డిమాండ్లుగా ఈ యాత్ర సాగుతుం ది.సోమవారం కూనవరం కేంద్రంలో కరపత్రాలు పంపిణీ చేసి యాత్ర ఉద్దేశాలను ప్రజలకు వివరించారు.
ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి బాబు బొర్రయ్య మాట్లా డుతూ,నిర్వాసితులకు న్యాయమై న పరిహారం ఇప్పించడం,పెండింగ్ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసు కెళ్లడమే యాత్ర లక్ష్యమనిఅన్నారు. నిర్వాసితులు,గిరిజనులు,ప్రజా సంఘాల ప్రతినిధులు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్రను జయప్రదం చేయాలని పిలుపుని చ్చారు.హక్కుల సాధన కోసం ప్రజా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్య క్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు, పాయం సీతారామయ్య,తాళ్లూరి శ్రీనివాసరావు,తెల్లం తమ్మయ్య, పాయం సత్యనారాయణ,కొండ ఈశ్వర్,ఉయిక కన్నయ్య,పాయం కామేష్,కారం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్.



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. సెప్టెంబర్ 28 :**తాడేపల్లిగూడెం క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలు, కార్యకర్తలు, నాయకులను స్వయంగా కలిసి వారి సమస్యలను తెలుసుకుని, వినతులను స్వీకరించారు. ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులను ఆదేశించి, అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ప్రజాదర్బార్ ద్వారా ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు.

## సోకిలేరు వాగు వద్ద గుర్తుతెలియని మగ మృతదేహం లభ్యం



**చింతూరు, పన్ పవర్ సెప్టెంబర్ 28:**చింతూరు, మారేడుమిల్లి ప్రధాన రహదారిలోని తులసిపాక గ్రామం చివరి బ్రిడ్జి సమీపంలోని సోకిలేరు వాగు రాళ్ల వద్ద సోమవారం గుర్తుతెలియని మగ మృతదేహం లభ్యమైంది. సమాచారం అందుకున్న వెంటనే చింతూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సి హెచ్ గోపాలకృష్ణ, మోతుగూడెం ఎస్ఐ అబ్దుల్ నాసిర్ హుస్సేన్ సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు సుమారు 30 నుంచి 40 సంవత్సరాల వయస్సు, సుమారు 5.3 అడుగుల ఎత్తు కలిగి ఉన్నట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. మృతదేహం పూర్తిగా కుళ్లిపోయిన స్థితిలో ఉండటంతో, సుమారు నాలుగు నుంచి ఐదు రోజుల క్రితం మృతి చెంది ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై మోతుగూడెం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతుడి గుర్తింపు, మృతికి గల కారణాలను తెలుసుకునేందుకు పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై నిర్దిష్ట ఆదేశాలు



- ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, సెప్టెంబర్ 28:**ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)లో ఆమె ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి, వాటి పరిష్కారంపై సంబంధిత అధికారులకు నిర్దిష్ట ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టరేట్‌లో మొత్తం 236 అర్జీలు స్వీకరించారు. వీటిలో అత్యధికంగా రెవెన్యూ శాఖకు 101, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు 35, హోంశాఖకు 30, వ్యవసాయ, సహకార శాఖకు 24 అర్జీలు అందాయి. మిగిలిన శాఖలు, విభాగాలకు కలిపి 46 అర్జీలు అందాయి. వీటిలో పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, మత్స్యశాఖకు 7, ఇంధనశాఖకు 6, స్వర్ణ గ్రామం--స్వర్ణ వార్డు, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖలకు చెరో 4, మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ, రవాణా, రహదారులు--భవనాలు, పాఠశాల విద్యాశాఖలకు చెరో 2, ఇతర శాఖలకు 13 అర్జీలు ఉన్నాయి. ప్రజలు తమ సమస్యలను 1100 టోల్‌ఫ్రీ నంబర్, మీ సేవ కేంద్రాల ద్వారా కూడా పీజీఆర్ఎస్‌లో నమోదు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. అందిన ప్రతి అర్జీని సంబంధిత అధికారులు పరిశీలించి, సమస్యకు పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో జాప్యం లేకుండా, ప్రజలకు సంతృప్తికరమైన పరిష్కారం అందేలా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వై.మేఘా స్వరూప్, డీఆర్వో ఎస్.భాస్కర్ రెడ్డి, ఆర్డీవోలు కె.ఆనందరావు, ఆర్.శివరాముడు, ఎస్‌డీసీ కె.భాగ్యలక్ష్మి, సీపీవో ఎల్.అప్పలకొండ, డీఎస్పీ ఏ.శివప్రియ తదితర అధికారులు పాల్గొన్నారు.

## సోమవారం ప్రజా ఫిర్యాదులు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్







**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. సెప్టెంబర్ 28** తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్యాలయంలో ఈరోజు సోమవారం ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎమ్. యేసుబాబు ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, వీధి లైట్లు, ఆస్తి పన్ను, పారిశుద్ధ్యం తదితర సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. కొన్ని ఫిర్యాదులపై వెంటనే సంబంధిత అధికారులకు చేసి పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు."ప్రతి ఫిర్యాదును సకాలంలో పరిష్కరించి, ప్రజలకు న్యాయం చేయడమే లక్ష్యం. అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందేలా చూడాలి" అని కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దమ్మున్న నేత ప్రధాని నరేంద్ర మోడీ దేశారక్షణలో రాజీ లేదు






- శత్రుదేశాలు భారత్ వైపు కన్నెత్తి చూడటానికి భయపడే పరిస్థిని కల్పించిన మోడీ
- దేశ సమగ్రాభి వృద్ధికి నిరంతర కృషి ప్రతి ఒక్కరు సహకరించాలి.
- నరేంద్ర మోడీ పరిపాలన సేవా రజతోత్సవాల్లో రక్తదాన శిభిరం నిర్వహణ హర్షణీయం.
- రక్తదాన శిభిరం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బొలిశెట్టి.

**తాడేపల్లిగూడెం,పెన్ పవర్. సెప్టెంబర్ 28.**శత్రు దేశాలు భారత వైపు కన్నీటి చూసే సాహసం చేయలేని విధంగా రక్షణ రంగాన్ని పటిష్టం చేసిన దమ్మున్న నేత ప్రధాని నరేంద్ర మోడీ అని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. నరేంద్ర మోడీ పరిపాలన సేవా రజితోత్సవాల సందర్భంగా సేవా సంకల్పన భాగంగా భారతీయ జనతా పార్టీ యువమోర్చా ఆధ్వర్యంలో సోమవారం తాడేపల్లిగూడెం ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే బొలిశెట్టి ప్రారంభించారు. కార్యక్రమానికి బిజెపి తాడేపల్లిగూడెం పట్టణ అధ్యక్షులు దువ్వ శ్రీను అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అనేకమంది ప్రధాన మంత్రులను చూసామని కానీ నరేంద్ర మోడీ పరిపాలనలో శత్రుదేశాలు పాకిస్తాన్ చైనా బంగ్లాదేశ్ గీత దాటి వచ్చే సాహసం చేయలేని పరిస్థితిని నరేంద్ర మోడీ కల్పించారని ఆయన ప్రశ్నించారు. రక్షణ రంగాన్ని అత్యంత ప్రతిష్టంగా తీర్చిదిద్ది దేశాన్ని సమగ్రంగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. దేశంలో వివరణ రాజకీయ పక్షాలు ఉండాలి తప్ప ప్రధానికి సహకరించాలని కోరారు. బంగ్లాదేశ్ రోహింగ్యాలు అక్రమంగా చొరబడి దశాబ్దాలుగా ఇక్కడ నివసిస్తూ దేశంలో సంపాదనకు అల్లగోడుతున్న అక్రమ వలసదారులను నరేంద్ర మోడీ బయటికి పంపించారన్నారు. కాక్రోచ్ జనతా పార్టీ వంటి పార్టీలు వైఖరిని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రధాని నరేంద్ర మోడీ నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని, దేశాన్ని మరింత అభివృద్ధిచే చేయాలని ఆకాంక్షించారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈతకోట భీమ శంకరరావు (తాతాజీ ) మాట్లాడుతూనరేంద్ర మోడీ 25 ఏళ్ల పరిపాలన కాలంలో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి అభివృద్ధికి బాటలు వేశారని కొనియాడారు. అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ వెనకబడిందని దీనికి ప్రధాన నరేంద్ర మోడీ చేయూతనిచ్చి ముందుకు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. నరేంద్ర మోడీ సమర్థ పరిపాలన సేవా రైతా ఉత్సవాలు సేవా సంకల్పం కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ యువమోర్చా ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. నెల రోజులు పాటు పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.రక్తదానానికి ముందుకు వచ్చిన వివిధ కళాశాల విద్యార్థులు యువతకు ఆయన అభినందనలు తెలియజేశారు. బిజెపి యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింధు పైడికొండల మాట్లాడుతూ నరేంద్ర మోడీ 25 సంవత్సరాల పాటు సమర్థ పరిపాలన అందిస్తూ ప్రజల సేవకు అంకితమయ్యారని కొనియాడారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నెలరోజులపాటు సేవా సంకల్ప పేరిట వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.బి జె పి యువమోర్చా ఆధ్వర్యంలో జరుగుతున్న రక్తదాన శిబిరంలో విద్యార్థులు యువత ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ రక్తదాన శిభిరాన్ని ప్రారంభించడం మరింత ప్రోత్సాహన్నిస్తోందని అన్నారు. రాష్ట్ర టైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశం మాట్లాడుతూ నరేంద్ర మోడీ సమర్థ పాలనలో దేశం అభివృద్ధి పదంలో నడుస్తోంది అన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో దేశానికీ మరింత సేవలందించాలని ఆకాంక్షించారు. పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీను మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వం దేశానికి శ్రీరామరక్షాన్ని పేర్కొన్నారు. ఆయన పరిపాలనలో అన్ని రంగాలు విశేష అభివృద్ధి సాధిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు,కార్యదర్శి కసిరెడ్డి నాగదుర్గ,జిల్లా కార్యవర్గ సభ్యులు రామగాని సత్యనారాయణ,సామినేని రంగారావు,మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు గోకా మహాలక్ష్మి, ప్రధాన కార్యదర్శి సన్నిధి లక్ష్మి దుర్గా,తెలుగుదేశం నాయకులు సుబ్బరాజు, మద్దిపాటి ధర్మేంద్ర, బేతూ గిరిధర్,జనసేన నాయకులు మద్దాల మాణికుమార్, చాపల రమేష్,బిజెపి నాయకులు పాల్గొన్నారు.అనంతరం రక్తదానం చేసిన విద్యార్థులకు ఎమ్మెల్యే బొలిశెట్టి, తాతాజీ, సింధు సర్టిఫికెట్ లు అందజేశారు

# డా. వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయంనకు స్కోచ్ సిల్వర్ అవార్డ్ - 2026



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. సెప్టెంబర్ 28.** ఈ నెల 26 తేదీ, న్యూఢిల్లీలోని ఇండియన్ హ్యాబిటాట్ సెంటర్‌లో జరిగిన 109వ స్కోచ్ సమ్మిట్‌లో డా.వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయానికి ప్రతిష్టాత్మకమైన "స్కోచ్ సిల్వర్ అవార్డు - 2026" లభించింది. ఈ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో ఉద్యాన విశ్వవిద్యాలయం అధికారి డా. ఎస్.ఎస్. విజయ పద్మ పాల్గొని అవార్డును అందుకున్నారు. ఈ రోజు ఆ అవార్డును ఉద్యాన విశ్వవిద్యాలయం ఉప కులపతి కి వారి కార్యాలయంలో అందచేసి అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ "దేశంలోనే అత్యున్నత స్వతంత్ర పౌర పురస్కారాలలో ఒకటిగా నిలిచే ఈ స్కోచ్ అవార్డు విశ్వవిద్యాలయంనకు రావడం సంతోషంగా ఉందని" ఉపకులపతి డా కట్టుపల్లి ధనుంజయరావు హర్షం వ్యక్తం చేసారు. కడప జిల్లాలోని మెట్ట ప్రాంతంలో రైతులు వర్షాన్ని నమ్ముకుని ఉద్యాన పంటలు సాగు చేస్తుంటారు. ఆదాయం అంతంత మాత్రమే ఉండేది. ఈ క్రమంలో డా. వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని వోనిపెంట కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు , రైతుల ఉద్యాన పంటలకు క్షేత్ర స్థాయిలో ఒక వినూత్న ప్రణాళికతో మద్దతు ఇవ్వడమే కాక, రైతు కుటుంబాన్ని ఒక యూనిట్ గా తీసుకుని మహిళలకు యువకులకు విలువ దారిత ఉత్పత్తులు తయారు చేయడంలో శిక్షణ ఇవ్వడం మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం ఎస్సీ - ఎస్టీ కేటగిరీలోని రైతులకు అవసరమైన సబ్సిడీలు, నైపుణ్య అభివృద్ధి శిక్షణలు, వ్యవసాయ యంత్ర సామాగ్రి, విత్తనాలు, నాణ్యమైన నారు అందించడం ద్వారా, దాదాపు 25 మండలాల్లోని 400 గ్రామాల్లో రైతులకు స్థిరమైన ఆదాయ మార్గాన్ని కల్పించడంలో వోనిపెంట కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల కృషి కి గుర్తింపుగా ఈ అవార్డును బహూకరించారు.

సామాజిక మార్పు, ఆర్థికాభివృద్ధి కనబరిచిన ప్రాజెక్టులకు ఇచ్చే జాతీయ స్థాయి గుర్తింపు కేవీకే వోనిపెంట ప్రాజెక్ట్ "ట్రాన్స్‌ఫార్మింగ్ డ్రైల్యాండ్ హార్టికల్చర్: ఇంపాక్ట్ ఆఫ్ కేవీకే, వోనిపెంట ఆన్ ఫార్మర్ లైవ్లీహుడ్స్" కు "ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ అండ్ ఫార్మర్ ట్రైనింగ్ ఇన్ హార్టికల్చర్" విభాగంలో ఈ జాతీయ పురస్కారం దక్కింది.

ఈ అవార్డ్ కార్యక్రమంలో, కేవీకే వోనిపెంటతో పాటు, డా. వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని, పోలవరం జిల్లా పందిరిమామిడి కృషి విజ్ఞాన కేంద్రం మరియు నూజివీడు మామిడి పరిశోధనా స్థానంలకు కూడా ప్రతిష్టాత్మక "ఆర్డర్ ఆఫ్ మెరిట్ సర్టిఫికెట్లు" స్కోచ్ సంస్థ నుండి అందజేయబడ్డాయి.

మూడు భిన్నమైన ప్రాంతాల్లోని ఉద్యాన విశ్వవిద్యాలయం మూడు సంస్థలు, జాతీయస్థాయి పురస్కారాల ద్వారా ప్రశంసించబడటం విశ్వవిద్యాలయం యొక్క దృఢమైన పరిశోధనా బలాన్ని మరియు క్షేత్రస్థాయి విస్తరణ సేవల నాణ్యతను ప్రతిబింబిస్తోంది అని, సుశిక్షితులైన శాస్త్రవేత్తలు, అత్యాధునిక పరిశోధనా కేంద్రాలు, నిరంతరం రైతులకు అందుబాటులో ఉంటూ సరికొత్త సాంకేతికతను చేరవేసే బలమైన కేవీకే నెట్‌వర్క్ ఈ మూడు విభాగాలు విశ్వవిద్యాలయానికి ఉన్న అతిపెద్ద బలం అని, తద్వారా ఉద్యాన రంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తూ, రైతుల సంక్షేమం కోసం విశ్వవిద్యాలయం చేస్తున్న నిరంతర కృషికి దక్కిన జాతీయ గౌరవం పట్ల వైస్ ఛాన్సలర్ డా. కట్టుపల్లి ధనుంజయరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డు సాధనలో కీలక పాత్ర పోషించిన శాస్త్రవేత్తలను, అధికారులను మరియు వర్సిటీ సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రతిఅంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ ఉత్సవ్ కార్యక్రమం





**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. సెప్టెంబర్ 28.** సెప్టెంబర్ 25 వ తేదీ నుంచి అక్టోబర్ 7వ తేది వరకు గౌరవ ప్రధానమంత్రి పుట్టినరోజు మరియు 25 సంవత్సరాల ప్రజా సేవ పూర్తిచేసుకున్నందుకు గాను ప్రతిఅంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించావలెనని ప్రభుత్వం వారి ఆదేశముల మేరకు ఈ రోజు పెంటపాడు మండలం ప్రత్తిపాడు 3 ‍ 4 అంగన్వాడీ కేంద్రంల లో ఈ రోజు అనగా ది సోమవారం న ఈ కార్యక్రమం నిర్వహించరు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సీఎహ్ కె దుర్గా భవాని అంగన్వాడీ కేంద్రం లో ఇచ్చే 6 సేవలు గురించి తెలియజేసారు అలాగే మెనూచార్ట్ చూపించి చెప్పారు, పిఎంఎం వైఈ పథకం గురించి,మిషన్ వాత్సల్య పథకం గురించి తెలియజేయడమైనది. ఈ కార్యక్రమం లో బీజేపీ పెంటపాడు ఇంచార్జి కూచి ఉమాదేవి పాల్గొని తల్లులను, అంగన్వాడీ కార్యకర్తల ను సన్మానిచడమైనది. వారి చేసే సేవలను కొనియాడి అభినందినచడమైనది ఈ కార్యక్రమం లో జనసేన పెంటపాడు మండల కార్యదర్శి చెరుకూరి జగత్ సోమ శేఖర్ ,బీజేపీ ఆరాధ్యుల అంజి, టీడీపీ వీర్ల కృష్ణ, కూటమి కార్యకర్తలు, స్కూల్ ,అంగన్వాడీ మానిటరింగ్ కమిటీ సభ్యులు,,ఎ ఎన్ ఎం, అంగన్వాడీ వర్కర్స్, ఆశ కార్యకర్తలు మరియు తల్లులు హాజరైనారు.

## కొవ్వూరు మండల పాలకవర్గ సభ్యులకు ఘన వీడ్కోలు





**కొవ్వూరు, పెన్ పవర్, సెప్టెంబర్ 28:** కొవ్వూరు మండల ప్రజా పరిషత్ పాలకవర్గ సభ్యుల పదవీకాలం ముగిసిన సందర్భంగా సోమవారం మధ్యాహ్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వీడ్కోలు సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ), జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులను ఘనంగా సత్కరించి, వారి సేవలను అధికారులు, ప్రజాప్రతినిధులు కొనియాడారు. మండల అభివృద్ధి కార్యక్రమాల్లో పాలకవర్గ సభ్యులు అందించిన సహకారం, ప్రజా సమస్యల పరిష్కారానికి చేసిన కృషిని ఈ సందర్భంగా అధికారులు గుర్తుచేశారు. పదవీకాలం పూర్తయిన సందర్భంగా సభ్యులకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమానికి కొవ్వూరు మండల ప్రత్యేక అధికారిగా నియమితులైన ఎంవీఆర్ సాయిబాబా, ఎంపీడీవో సిహెచ్.ఎస్.వెంకటరెడ్డి, తహశీల్దార్ ఎం.దుర్గాప్రసాద్, డీఎల్‌పీవో ఐ.వి.రాఘవులు హాజరయ్యారు. అలాగే కొవ్వూరు మండలంలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది పాల్గొని పదవీకాలం పూర్తి చేసుకున్న పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. పదవీకాలంలో మండల ప్రజలకు అందించిన సేవలకు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులోనూ ప్రజా సేవలో కొనసాగాలని అధికారులు ఆకాంక్షించారు.

## నగర కార్పొరేషన్ పీజీఆర్ఎస్ లో 25 వినతులు



**రాజమహేంద్రవరం పెన్ పవర్, సెప్టెంబర్ 28:** ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీని స్వీకరించి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా పరిష్కరించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కమిషనర్ రాహుల్ మీనా సూచించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలోని పీజీఆర్ఎస్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి ఆయన వినతులను స్వీకరించారు. వాటిని సంబంధిత విభాగాధిపతులకు పంపించి నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్షేత్రస్థాయికి వెళ్లి పరిస్థితులను పరిశీలించాలని.. రికార్డులు, నిబంధనలు, చట్టపరమైన అంశాలను పరిశీలించి నాణ్యతతో సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్ కు ఆస్కారం లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోగా సమస్యను పరిష్కరించాలన్నారు. ప్రజల నుంచి అందే ఫీడ్ బ్యాక్ ను పరిశీలించి సేవల నాణ్యతను మెరుగుపరిచే చర్యలు చేపట్టాలన్నారు. సోమవారం పరిష్కార వేదికలో 25 అర్జీలు రాగా వీటిలో ఇంజనీరింగ్ కి 10, రెవెన్యూకి 4, టౌన్ ప్లానింగ్ కి 6, హౌసింగ్ కు 2, వార్డు సచివాలయాలకు మూడు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ, సెక్రటరీ శైలజవల్లి, ఎస్ఈ రీటా, సిటీ ప్లానర్ జి.వి.ఎస్.ఎన్.మూర్తి, ఎంహెచ్ఓ వినూత్న, మేనేజర్ అబ్దుల్ మలిక్, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కర పనులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

### కమీషనర్‌కు మాజీ ఎంపీ మార్గాని భరత్ వినతి పత్రం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 28:** వచ్చే గోదావరి పుష్కరాల పనులపై శ్వేతపత్రం విడుదల చేయడంతో పాటు నగరంలో ముంపు సమస్య, సీసీ కెమేరాల ఏర్పాట్లు, ఎస్టీపీ ప్లాంట్ నిర్మాణం, ఇళ్ల పట్టాల పంపిణీ ఆలస్యం పై తదితర సమస్యలపై చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీ, వైసిపి జాతీయ అధికార ప్రతినిధి, సిటీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మార్గాని భరత్ రామ్ డిమాండ్ చేసారు. సోమవారం కార్పొరేషన్‌లో జరిగిన పిజిఆర్ ఎస్‌లో మార్గాని భరత్‌తో పాటు మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశ రావు, వైసిపి పార్లమెంట్ ఇన్‌చార్జ్ డాక్టర్ గుడూరి శ్రీనివాస్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి వాసంశెట్టి గంగాధరరావు, మాజీ కార్పొరేటర్లు, పార్టీ వివిధ విభాగాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరంలోని సమస్యలపై వినతి పత్రాన్ని కమీషనర్‌కు అందచేసి ప్రజల సమస్యలను కమీషనర్‌కు వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నగరం జలమయమవుతుందని రెండ్రోజుల వర్షానికి హైటెక్ బస్టాండ్, రైల్వే స్టేషన్ రోడ్లపై వర్షపు నీటి ముంపు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని తెలిపారు. గోదావరి పుష్కరాల పనులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేసారు. గోదావరి పుష్కరాలకు 10 కోట్ల మంది వస్తారని అంచనా వేస్తున్నారని వారికి కల్పించే సౌకర్యాలపై చెప్పాలన్నారు. నగరంలో సీసీ కెమేరాలు పనిచేయడం లేదని పోలీసులు చెప్పడం విస్మయాన్ని కలిగిస్తోందని, సీసీ కెమేరాలు పనిచేసేలా కార్పొరేషన్ అధికారులు చూడాలన్నారు. రైల్వే స్టేషన్ ప్రధాన రోడ్డును 80 అడుగులకు విస్తరించాలని డిమాండ్ చేసారు. గతంలో రైల్వే శాఖతో కార్పొరేషన్ మధ్య ఒప్పందాన్ని అమలు చేయాలని స్పష్టం చేసారు. జూనియర్ కళాశాల వద్ద రైల్వే వంతెన కింద మురుగునీరు వెళ్లేలా తూరలు ఏర్పాటు చేసారని, నేడు అవి పనిచేస్తున్నాయా ? లేదా అని ప్రశ్నించారు. లే అవుట్లు వేసి ఆ పైపులను మూసేయడం వల్లనే నీరు నిలిచిపోతుందని కమీషనర్ దృష్టికి తెచ్చారు. కంబాలచెరువు వద్ద పంపింగ్ స్టేషన్ నిర్మాణం చేసామని దాన్ని వినియోగించకుండా వదిలేసారన్నారు. నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై విజిలెన్స్ విచారణ జరిపించాలని డిమాండ్ చేసారు. చిన్న కాంట్రాక్టర్లు పనులు చేయకుండా బడా కాంట్రాక్టు సంస్థలను ఇవిఎం ఎమ్మెల్యే మైనస్ 30 తక్కువ కి పనులు చేయించి ఆ మొత్తాలను ఆయన జేబులో వేసుకుంటున్నారని ఆరోపించారు. సిండికేట్‌గా మారి ప్రజా ధనాన్ని దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. నగరంలో అక్రమ నిర్మాణాలు యధేచ్ఛగా జరుగుతున్నాయని , 2025 ఆగస్టులో వచ్చిన ఆర్డర్‌ను అడ్డుపెట్టుకుని నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేస్తుంటే వాటిని టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రోత్సహిస్తున్నారని కమీషనర్‌కు వివరించారు. గత ఎన్నికల ముందు కానవరంలో రూ.260 కోట్లు రైతులకు చెల్లించి 30 వేల పట్టాలను ప్రజలకు ఇచ్చామని, అవి డూప్లికేట్ పట్టాలని, చెల్లవంటూ ఇవిఎం ఎమ్మెల్యే తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. కలెక్టర్, మంత్రి సంతకం చేసిన పట్టాలు చెల్లక పోవడం ఏమిటని అన్నారు. వాటిలో 3 వేల పట్టాలు కార్పొరేషన్ లోనే ఉంచేసారని వాటిని లబ్ధిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేసారు. పట్టాలు చెల్లనప్పుడు తనను జైలుకు పంపాలని, లేదా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. 50 ఎంఎల్‌డి ఎస్టీపీ ప్లాంట్ నిర్మాణానికి వైసిపి ప్రభుత్వ హయాంలో తాను ఎంపీగా నిధులు తేవడం జరిగిందని, ఇంతవరకు పనులు పూర్తి చేయలేకపోయారన్నారు. ఆ ఎస్టీపీ ప్లాంట్‌ను పూర్తిచేసే చర్యలు తీసుకోవాలని కమీషనర్‌ను కోరారు. ప్రజా సమస్యలపై చర్యలు తీసుకోకపోతే హైకోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి క్యాడర్ పాల్గొన్నారు

## శ్రీ లక్ష్మీ గణపతి నవరాత్రి మహోత్సవాల్లో ఘనంగా అన్నదానం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 28:** హైటెక్ బస్ ట్రావెల్స్, ఏజెంట్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీ గణపతి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సుమారు 8 వేల మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరిం చుకుని ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భ క్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. హైటెక్ బస్ ట్రావెల్స్ పరిసర ప్రాంతాలు భక్తుల రాకతో సందడిగా మారాయి. స్వచ్ఛంద సేవకులు భక్తులకు అన్నప్రసాదాన్ని అందిస్తూ సేవలందించారు. ఈ కార్య క్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ మురళి, సెక్రటరీ నవీన్, సతీష్ రాజా, గణేష్, వెంకటేష్, నగేష్, ప్రసాద్, సిద్దు తదితరులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శ్రీ లక్ష్మీ గణపతి స్వామి ఆశీస్సులతో, దాతల సహకారం తో ప్రతి సంవత్సరం నవరాత్రి మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తు న్నామని తెలిపారు. భక్తుల సహకారం, అసోసియేషన్ సభ్యులు , స్వచ్ఛంద సేవకుల సమన్వయంతో నవరాత్రి మహోత్సవాలు విజయవం తంగా కొనసాగయ న్నాయన్నారు.

## హైటెక్ బస్ ట్రావెల్స్ సంఘం ఆద్వర్యంలో వినాయక చవితి అన్నదానం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 28:** హైటెక్ బస్ ట్రావెల్స్, ఏజెంట్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీ గణపతి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సుమారు 8 వేల మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరిం చుకుని ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భ క్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. హైటెక్ బస్ ట్రావెల్స్ పరిసర ప్రాంతాలు భక్తుల రాకతో సందడిగా మారాయి. స్వచ్ఛంద సేవకులు భక్తులకు అన్నప్రసాదాన్ని అందిస్తూ సేవలందించారు. ఈ కార్య క్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ మురళి, సెక్రటరీ నవీన్, సతీష్ రాజా, గణేష్, వెంకటేష్, నగేష్, ప్రసాద్, సిద్దు తదితరులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శ్రీ లక్ష్మీ గణపతి స్వామి ఆశీస్సులతో, దాతల సహకారం తో ప్రతి సంవత్సరం నవరాత్రి మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తు న్నామని తెలిపారు. భక్తుల సహకారం, అసోసియేషన్ సభ్యులు , స్వచ్ఛంద సేవకుల సమన్వయంతో నవరాత్రి మహోత్సవాలు విజయవం తంగా కొనసాగయ న్నాయన్నారు.

## ఈవిఎమ్ ల మాయాజాలం ఈసిఐ అధికార దుర్వినియోగంతో ప్రజాస్వామ్యం ఖూనీ

### రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ శాఖ లో నిధులు దుర్వినియోగం ?

### రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ అధ్యక్షుడు మేడా సవాల్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, సెప్టెంబర్ 28:** మోదీ ఈవిఎమ్ ల మాయాజాలం, ఈ సి ఐ జ్ఞానేష్ కుమార్ అధికార దుర్వినియోగం దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాయని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ విమర్శించారు. రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ మాట్లాడారు. ఈ సమావేశానికి అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మేడా మాట్లాడుతూ, 2024 సాధారణ ఎన్నికల ఫలితాలలో ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్ , ప్రధాని మోదీ కుట్రలు దేశ ప్రజలకు కనపడుతున్నాయన్నారు. దేశంలో బిజెపి పార్టి కూటమి లోని పార్టీలు కూడా అక్రమంగానే గెలిచినట్టు ఎన్నికల అధికారిపై వస్తున్న ఆరోపణలను బట్టి అర్ధమవు తున్నాయన్నారు. ప్రశ్నించిన బలహీనులు, మేధావులు, సామాన్యుల పైన పాశవిక చట్టాలను ప్రయోగిస్తు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వాపోయారు.

గత ఎన్నికల విధానాలపై . అర్పిసి న్యాయ పోరాట ఫలితంగా 2024 ఎన్నికల్లో జనసేన, ఆర్ పీ సీ పార్టీలు గాజు గ్లాసు గుర్తు తోనే పోటి చేసాయన్నారు. ఢిల్లీ స్థాయిలో ఎన్నికల సంఘంపై రాజకీయ ఒత్తిడి తెచ్చి ఎన్నికల ప్రచారం మధ్యలో తమకు కేటాయించిన గాజుగ్లాస్ గుర్తును అర్ధాంతరంగా రద్దు చేసి అధికార దుర్వినియో గానికి పాల్పడ్డారని విమర్శించారు. అక్రమలపై ఎన్నికల సంఘానికి ఎన్ని పిర్యాదులు చేసినా చెవిటి వాని ముందు శంఖం ఊది నట్టుగానే ఉన్నాయన్నారు. ఈ వి ఎం ల పై వచ్చిన ఆరోపణలపై సమర్ధ, నిష్పాక్షిక నేర పరిశోధన చేసే ఏజెన్సీ దేశంలో లేకపోవటం భారతీయుల దురదృష్ట మన్నారు.

పవన్ కళ్యాణ్ శాఖ లో నిధులు దుర్వినియోగం... 2024 ఎన్నికల్లో జనసేన పోటి చేసిన 21 అసెంబ్లీ , 2 పార్లమెంట్ స్థానాల గెలుపు రహస్యం అదేనన్నారు. ఈ రెండేళ్లలో కేంద్రం నుండి రాష్ట్రానికి వచ్చిన సుమారు రూ.1300 కోట్లు, జల జీవన్ మిషన్ రూ .2000 కోట్లు ఎక్కడ ఖర్చు చేసారో చెప్పాలని సవాల్ చేసారు. నిధులు దుర్వినియోగం చేసిన పవన్ కళ్యాణ్ ఆర్ధిక అవకతవకలను బహిర్గతం చేస్తామన్నారు. వీటిపై జనసేన పార్టి నేతలు బహిరంగ చర్చకు సిద్ధపడితే ఆధారాలతో సిద్ధపడగలమని మేడా శ్రీనివాస్ సవాల్ చేశారు. ఈ సమావేశంలో అర్పిసి సెక్యులర్స్ డి వి రమణమూర్తి , సిమ్మా దుర్గారావు , ఎమ్ డి హుస్సేన్ , దుడ్డే సురేష్, వర్ధనపు శరత్ కుమార్ , వల్లి శ్రీనివాసరావు , ఆకుల మణికాంత్ , మేడిచర్ల శ్రీనివాసరావు , జవ్వాది మోహన్ , వాడపల్లి జ్యోతిష్ , చల్లా సాంబశివరావు , త్రిపు రాల పాండవులు, దబ్బా రత్నకుమారి , కారుమూరి యుగంధర్, గుడ్ల దుర్గా ప్రసాద్ , మాసా కుశలయ్య, తదితరులు పాల్గొన్నారు .



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# ఆ ఫార్ములానే నన్ను గెలిపించింది: లోకేష్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఎన్నికల్లో గెలుపు మజా ఇస్తుందని.. ఓడిపోతే.. నీరసం వస్తుందని మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. అయితే.. గెలుపుతోపాటు ఓటమిని కూడా బలంగా తీసుకోవాలని సూచించారు. 2019లో తాను ఓడిపోయినప్పుడు.. అనేక అవమానాలు ఎదురయ్యాయని తెలిపారు. అయితే.. వాటిని సవాలుగా తీసుకుని.. మళ్లీ ఓడిపోయిన చోటే పోటీ చేయాలని అనుకున్నట్టు తెలిపారు. ఎందుకు ఓడిపోయామో అధ్యయనం చేసి.. దానిని సరిచేసుకుని ముందుకు సాగానని చెప్పారు. ఇదే ఫార్ములా నాయకులకు వర్తిస్తుందన్నారు.ఓటమి తర్వాత కుంగిపోయి.. నియోజనకవర్గాలకు దూరంగా ఉంటే ఇబ్బందులు పెరుగుతాయన్నారు. తాను ఓడిపోయినా.. నియోజకవర్గంలో పర్యటించి ప్రజలను నిరంతరం కలుసుకుని.. వారికి హామీలు ఇచ్చానని గుర్తు చేసుకున్నారు. ఆ నమ్మకమే తనను 93 వేల ఓట్ల మెజారిటీతో గెలిచేలా చేసిందని లోకేష్ వివరించారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ఎటు చూసినా అభివృద్ధి కనిపిస్తోందన్నారు. ప్రతి విషయాన్నీ రాజకీయ కోణంలోనేకాకుండా.. ప్రజల కోణంలో తాను ఆలోచన చేస్తానన్నారు.తాజాగా సోమవారం ఉదయం మంగళగిరి నియోజకవర్గంలోని 347 మంది పేదలకు ఇళ్ల పట్టాలను నారా లోకేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పట్టాల సమస్య పరిష్కరిస్తానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చానని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పట్టుదలతో పనిచేస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకు 2 వేల కోట్ల రూపాయల విలువైన ఇళ్ల పట్టాలను పేదలకు పంపిణీ చేశామని వివరించారు. ఇక ముందు కూడా ఈ యజ్ఞం కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా పట్టాదారులకు బట్టలు పెట్టి.. కానుకలు అందించారు. ఉచితంగానే రిజిస్ట్రేషన్ చేయించారు.

**చేసింది చెప్పాలి..**

ప్రతి ఎమ్మెల్యే తమ తమ నియోజకవర్గాల్లో పర్యటించాలని లోకేష్ పిలుపునిచ్చారు. చేసింది చెప్పుకోవాలన్నారు. ప్రభుత్వ పరంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని.. వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. అదేసమయంలో ఎమ్మెల్యేలు వ్యక్తిగతంగా చేస్తున్న మంచిని కూడా ప్రజలకు వివరించాలని సూచించారు. టీడీపీ చేపట్టిన ఇంటింటికీ కార్యక్రమం హిట్ అయిందన్నారు. వచ్చే ఏడాది కూడా ఈ కార్యక్రమం మరోసారి సాగుతుందన్నారు. ఎన్నికల లోగా.. మూడు సార్లయినా.. ప్రతి మంత్రి, ఎమ్మెల్యే ప్రతి ఇంటికీ తిరిగేలా ప్రజలకు మంచిని వివరించేలా ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు.

# బొత్స కోటలో మొదలైన ప్రకంపనలు.. టెన్షన్ లో పెద్దాయన!



**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ సీనియర్ నేత, మండలిలో విపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణకు సొంత నియోజకవర్గం చీపురుపల్లిలో రాజకీయం గట్టి సవాల్ విసురుతోందని అంటున్నారు. చీపురుపల్లి నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి, దాదాపు 15 ఏళ్లపాటు మంత్రిగా పనిచేసిన బొత్స ఇప్పుడు తన రాజకీయ జీవితంలోనే ఎన్నడూ లేనంత విధంగా తిరుగుబాటు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు. ముందుగా మేనల్లుడు చిన్న శ్రీను ఇచ్చిన షాక్ నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటుండగా, ఇప్పుడు కేడర్ కూడా బొత్సకు బైబై చెప్పేస్తుండటం హాట్ టాపిక్ అవుతోంది.విజయనగరం జిల్లా చీపురుపల్లి బొత్స సొంత నియోజకవర్గం. ఇక్కడ నుంచి ఆయన మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 2004, 2009, 2019ల్లో ఎమ్మెల్యేగా గెలిచిన బొత్స ఆ మూడు సార్లు మంత్రి పదవి దక్కించుకున్నారు. అమాత్య పదవితో జిల్లాలో తిరుగులేని ఆధిపత్యం చెలాయించడంతోపాటు రాష్ట్రస్థాయి నాయకుడిగానూ ఎదిగారు. ఉమ్మడి రాష్ట్రంలో పీసీసీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టి ఉత్తరాంధ్రలో మిగిలిన నాయకులు అందరికంటే ఎక్కువగా ప్రచారం దక్కించుకున్నారు. ఇక వైసీపీ చేరిన తర్వాత కూడా బొత్స హవాకు ఎదురు ఉండేది కాదని చెబుతున్నారు.2014 ఎన్నికల్లో ఓటమి తర్వాత 2015లో వైసీపీలో చేరిన బొత్స జిల్లాలో తన సొంత సామ్రాజ్యాన్ని మరింతగా విస్తరించుకున్నారని చెబుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ ఉంటే.. విజయనగరం జిల్లాలో మాత్రం బొత్స పార్టీ అన్నట్లుగా రాజకీయాలు నడిపారు. ఈ క్రమంలోనే ఉత్తరాంధ్రపైనా పట్టుసాధించి గత ఎన్నికల్లో ఓడిపోయినా ఎమ్మెల్సీ సీటు దక్కించుకున్నారు. అయితే ఇప్పుడు స్థానిక ఎన్నికల ముందు బొత్స పూర్తిగా ఎదురుగాలి అనుభవిస్తున్నట్లు పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. తన కుమార్తెకు జడ్పీ చైర్మన్ పదవి అంటూ ఆయన చేసిన ప్రకటనతో మేనల్లుడు చిన్న శ్రీను వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరిపోగా, ఇప్పుడు బొత్స అనుచరులు కూడా చిన్న శ్రీను వెంట నడుస్తామని రాజీనామా ప్రకటనలు చేస్తుండటం ప్రకంపనలు రేపుతోందని చెబుతున్నారు.జడ్పీ మాజీ చైర్మన్ చిన్నశ్రీనుకు మద్దతుగా వైసీపీకి చెందిన ఐదుగురు జడ్పీటీసీ మాజీ సభ్యులు ఒకేసారి వైసీపీని వీడుతున్నట్లు ప్రకటించగా, ఆదివారం బొత్స సొంత నియోజకవర్గంలోని మెరకముడిదాం మండలంలో దాదాపు 13 గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు పార్టీతో తెగతెంపులు చేసుకుంటున్నట్లు ప్రకటించారు. వీరి రాజీనామాతో ఆయా గ్రామాల్లో వైసీపీ తరఫున పోటీచేయడానికి సరైన నాయకుడు లేని పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. ఇదేవిధంగా గరివిడి, గుర్ల, చీపురుపల్లి మండలాల్లో కూడా త్వరలో రాజీనామాలు ఉంటాయని చెబుతున్నారు.ఇలా సొంత నియోజకవర్గంలో బొత్స పునాదులు కదిలేలా పావులు కదుపుతున్న చిన్న శ్రీను జిల్లాలోని ఇతర నియోజకవర్గాల్లోనూ తన అనుచరులను టీడీపీలోకి తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్న ప్రచారం రాజకీయాన్ని మరింత వేడెక్కిస్తోంది. ముఖ్యంగా తన మేనమామలు అయిన బొత్స సత్యనారాయణతోపాటు ఆయన సోదరుడు బొత్స అప్పలనరసయ్య ప్రాతినిధ్యం వహిస్తున్న చీపురుపల్లి, గజపతినగరం నియోజకవర్గాల్లో వైసీపీ నుంచి భారీ వలసలు ఉండేలా చిన్నశ్రీను పాచికలు వేస్తుండటమే హాట్ టాపిక్ అవుతోంది. చిన్న శ్రీను దూకుడుకి బొత్స కళ్లెం వేయాలని, లేనిపక్షంలో వైసీపీ పార్టీ తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని కార్యకర్తలు కోరుకుంటున్నారు. అటు బొత్స కూడా నష్టనివారణకు ఎన్నడూ లేనివిధంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారని చెబుతున్నారు. ఏదిఏమైనా అధికార పార్టీలో చేరడంతో చిన్నశ్రీనుకు అన్నివిధాలా కలిసివస్తుందని చెబుతున్నారు.

# మెగా బ్యాక్ స్టెప్...

**కడప, సెప్టెంబర్ 28, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ పునరుత్పాదక ఇంధన రంగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అన్నమయ్య జిల్లా కొమ్మూరు సమీపంలో ప్రముఖ మౌలిక వసతుల కల్పన సంస్థ మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్‌కు కేటాయించిన భారీ 2,000 మెగావాట్ల పంప్డ్ హైడ్రో స్టోరేజ్ పవర్ ప్రాజెక్ట్‌ను రద్దు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. పర్యావరణపరమైన, భౌగోళికపరమైన అడ్డంకుల దృష్ట్యా ఈ ప్రాజెక్టును క్షేత్రస్థాయిలో చేపట్టడం సాధ్యం కాదని, అందువల్ల ప్రాజెక్ట్ కేటాయింపును రద్దు చేయాలని స్వయంగా మేఘా సంస్థే ప్రభుత్వానికి లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేయడంతో కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో 2022-2023 కాలంలో రాష్ట్రంలో భారీ ఎత్తున పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులకు అనుమతులు మంజూరు చేశారు. పర్యావరణహిత హరిత ఇంధన నిల్వ విధానంలో భాగంగా అన్నమయ్య జిల్లా సంబేపల్లి పరిసర ప్రాంతాల్లోని కొమ్మూరు వద్ద 2 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్‌ను న్యూ , రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ద్వారా మేఘా సంస్థకు కేటాయించారు. భారీ ఎత్తున పెట్టుబడులు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయనే ప్రచారంతో నాడు అనుమతులు వేగంగా మంజూరైనప్పటికీ.. ప్రాథమిక సర్వే దశలోనే అసలైన పర్యావరణ చిక్కులు తెరపైకి వచ్చాయి.ప్రాజెక్టు రద్దుకు గల ప్రధాన సాంకేతిక, పర్యావరణ కారణాలను పరిశీలిస్తే.. ప్రతిపాదిత కొమ్మూరు పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ అత్యంత సున్నితమైన పర్యావరణ పరిధిలోకి వస్తోంది. ఈ ప్రాజెక్ట్ కోసం గుర్తించిన ఎగువ, దిగువ జలాశయాలు , ప్రసార మార్గాలు నాగార్జునసాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వ్ విస్తరణ ప్రాంతాలు, పరిసర అటవీ శ్రేణులు, శ్రీ లంకమల్లేశ్వర వన్యప్రాణి అభయారణ్యం పరిధిలోకి వస్తున్నట్లు క్షేత్రస్థాయి పరిశీలనలో తేలింది. కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ నిబంధనల ప్రకారం పులుల సంరక్షణ కేంద్రాలు, రక్షిత అటవీ ప్రాంతాల్లో ఇంతటి భారీ తవ్వకాలు, సొరంగాల నిర్మాణం, జల నిల్వలకు అనుమతులు లభించడం దాదాపు అసాధ్యం. తీవ్రమైన అటవీ, వన్యప్రాణి ఆంక్షల వల్ల ప్రాజెక్ట్ సాధ్యపడదని మేఘా సంస్థ నిర్ధారించుకుంది.జాతీయ వన్యప్రాణి బోర్డు నుంచి క్లియరెన్సులు సాధించడం సాధ్యం కాకపోవడం, చట్టపరమైన వివాదాలు తలెత్తే ముప్పు ఉండటంతో ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లలేమని మేఘా సంస్థ చేతులెత్తేసింది. ఈ మేరకు సంస్థ చేసిన అభ్యర్థనను క్షుణ్ణంగా పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం.. కేటాయింపులను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. కాగితాలపై ఎలాంటి క్షేత్రస్థాయి పర్యావరణ అధ్యయనాలు చేయకుండా గత ప్రభుత్వ హయాంలో గుడ్డిగా అనుమతులు ఇవ్వడం వల్లే ఇప్పుడు ప్రాజెక్టులు అర్ధాంతరంగా రద్దవుతున్నాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**దాల్మియాకు భూ కేటాయింపులు**

రాయలసీమ పారిశ్రామిక హబ్‌గా మారుతున్న వైఎస్సార్ కడప జిల్లాలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్రంలో పారిశ్రామిక రంగాన్ని పరుగులు పెట్టించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వం, కడప జిల్లాలో ప్రముఖ సిమెంట్ తయారీ సంస్థ 'దాల్మియా సిమెంట్స్' భారీ విస్తరణ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందులో

భాగంగా పరిశ్రమ విస్తరణకు అవసరమైన 250 ఎకరాల భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది.మైలవరం మండలం చిన్నకొమ్మర్ల గ్రామ పరిధిలో ఉన్న దాల్మియా సిమెంట్స్ ప్లాంట్ విస్తరణకు ఈ భూమిని కేటాయించారు. అయితే ఈ కేటాయింపుల్లో ప్రభుత్వం అత్యంత పారదర్శక విధానాన్ని అవలంబించింది. సాధారణంగా పరిశ్రమలకు ఇచ్చే రాయితీలు కాకుండా, వాస్తవ ఖరీదు ప్రాతిపదికన మాత్రమే ఈ 250 ఎకరాల భూమిని సంస్థకు బదిలీ చేయడం విశేషం. పారిశ్రామిక రంగానికి పెద్దపీట వేస్తూనే, ప్రభుత్వ ప్రయోజనాలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు.ఈ భూ కేటాయింపు మరియు కొత్త యూనిట్ స్థాపనతో దాల్మియా సిమెంట్స్ తన వార్షిక ఉత్పత్తి సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుకోనుంది. (ప్రస్తుతం ఉన్న 7.23మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యం) నుండి ఏకంగా 9.60 కు ఉత్పత్తిని పెంచుకునేందుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. దీంతో ఈ ప్లాంట్ దక్షిణ భారతదేశంలోనే దాల్మియా గ్రూప్‌నకు చెందిన అత్యంత పెద్ద ఇంటిగ్రేటెడ్ ప్యాక్టరీగా రూపాంతరం చెందబోతోంది.

# జగన్ మరో పరామర్శయాత్ర.. పోలీసులు ఏమన్నారంటే!



**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ అధినేత జగన్.. ఇటీవల కాలంలో తన పార్టీ నాయకులను పరామర్శించేందుకు బయటకు వస్తున్నారు. వివిధ కేసుల్లో చిక్కుకుని జైలు జీవితం గడుపుతున్న వారిని ఆయన పలకరిస్తున్నారు. అయితే ఈ పరామర్శలు.. యాత్రగా మారుతున్నాయి. అదేసమయంలో బలప్రదర్శనగా కూడా మారుతున్నాయి. దీంతో జగన్ యాత్రలకు వచ్చే వారిని నియంత్రించడం.. పోలీసులకు కూడా సవాల్‌గా మారుతోంది. దీంతో అనుమతులు కూడా ఇవ్వడం లేదు. ఇక, తాజాగా జగన్ మరో పరామర్శయాత్రకు రెడీ అయ్యారు.

ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన వైసీపీ నాయకుడు కాకుమాను రాజశేఖర్ ఇటీవల మృతి చెందారు. విజయవాడ లో వైసీపీ నేతలు నిర్వహించిన డీఎస్సీ-2025పైనిరసనలో ఆయన కూడా పాల్గొన్నారు. అనంతరం.. ఇంటికి వెళ్లిన తర్వాత.. గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. ఈ ఘటన జరిగి రెండు మూడు రోజులు అయిపోయింది. అయితే.. తాజాగా రాజశేఖర్ కుటుంబాన్ని పరామర్శించేందుకు జగన్ రెడీ అయ్యారు. దీనికి సంబంధించి ప్రకాశం ఎస్పీకి నాయకులు వినతి ఇచ్చారు.

**షరతులు ..**

వైసీపీ అధినేత జగన్.. మంగళవారం ఉదయం ఒంగోలు వచ్చి.. కాకుమాను కుటుంబాన్ని పరామర్శించేందుకు పోలీసులు ఓకే చెప్పారు. అయితే.. ఎలాంటి ర్యాలీలు, ప్రదర్శనలు.. చేయడానికి వీల్లేదన్నారు. అలాగే.. బ్యానర్లు, ప్లకార్డులు బైక్ ర్యాలీలు చేయరాదని కూడా తేల్చి చెప్పారు. నిబంధనలు ఉల్లంఘిస్తే.. కేసులు తప్పవని హెచ్చరించారు. అయితే.. ఇప్పటివరకు జగన్ చేసిన యాత్రలను గమనిస్తే.. పోలీసులు ఆంక్షలు విదించడం.. నాయకులు ఉల్లంఘించడం కామనైపోయిందన్న విషయం తెలిసిందే.

**ఎవరీ కాకుమాను?**

వైసీపీ హయాంలో కాకుమాను రాజశేఖర్.. ఆంధ్రప్రదేశ్ లెదర్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా పనిచేశా రు. ఇటీవలి వరకు వైసీపీ రాష్ట్ర ప్రచార విభాగం అధ్యక్షుడిగా, పార్టీ అధికార ప్రతినిధిగా బాధ్యతలు నిర్వర్తిం చారు. ఈ నెల 22న విజయవాడలోని శాప్ కార్యాలయం వద్ద డీఎస్సీ పై వ్యతిరేకంగా చేపట్టిన ధర్నాలో ఆయన పాల్గొన్నా రు. అనంతరం. . ఆయన గుండెపోటుతో మృతి చెందారు. పార్టీలో సీనియర్ నేతగానే కావడంతో.. వచ్చే ఎన్నికల్లో ఒంగోలు నియోజకవర్గం అభ్యర్థిగా కూడా ఆయన పేరు పరిశీలనలో ఉందని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి.

## వైసీపీ ట్రాప్ లో లోకేశ్...

**రాజమండ్రి, సెప్టెంబర్ 28, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెగా డీఎస్సీ చుట్టూ జరుగుతున్న రాజకీయ పోరు తీవ్ర స్థాయికి చేరింది. ఈ అంశం వెనుక వైసీపీ రాజకీయ అస్త్రాలు, వ్యూహాలు ఉన్నాయనే విశ్లేషణలు రాజకీయ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా, విద్యాశాఖ మంత్రిగా ఉన్న నారా లోకేశ్ లక్ష్యంగా మరియు మిత్రపక్షాలైన టీడీపీ-బీజేపీ-జనసేన మధ్య సమతుల్యతను దెబ్బతీసే విధంగా ఈ వివాదాన్ని సజీవంగా ఉంచేందుకు వైసీపీ ప్రయత్నిస్తోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నారా లోకేశ్ లక్ష్యంగా వ్యూహంకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి నియామక ప్రక్రియను వేగవంతం చేసింది. అయితే, నియామకాలు పూర్తయిన తర్వాత ఈ ప్రక్రియలో, ముఖ్యంగా స్పోర్ట్స్ కోటా, పేపర్ లీకేజీ మరియు టెట్ అర్హతలలో అక్రమాలు జరిగాయంటూ వైసీపీ ఆరోపిస్తోంది. గవర్నర్ కు కూడా ఫిర్యాదు చేశారు. ఎన్ని కేసులు పెట్టినా యుద్ధం ఆగదని జగన్ స్పష్టం చేయడంతో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఎదుట టీడీపీని పలుచన చేయాలని భావిస్తున్నట్లుంది.. విద్యా శాఖకు మంత్రిగా ఉన్న నారా లోకేశ్ ను నేరుగా టార్గెట్ చేయడం ద్వారా ఆయన రాజకీయ ప్రతిష్టను దెబ్బతీయడం వైసీపీ ప్రధాన వ్యూహంగా కనిపిస్తోంది.ఈ వ్యవహారంపై లోకేష్ రాజీనామా చేయాలని, సీబీఐ దర్యాప్తు జరిపించాలని జగన్ మోహన్ రెడ్డి డిమాండ్ చేస్తున్నారు. బీజేపీ ఎదుట టీడీపీని పలుచన చేసే వ్యూహమా?రాజకీయ విశ్లేషకుల ప్రకారం, వైసీపీ ఈ అంశాన్ని ఇంత పెద్ద ఎత్తున లేవనెత్తడం వెనుక కేంద్రంలో ఉన్న బీజేపీ పెద్దల దృష్టిని ఆకర్షించే వ్యూహం కూడా ఉండవచ్చు. పరిపాలనా లోపాలను ఎత్తిచూపడంతో అవినీతి రహిత, పారదర్శక పాలన అందిస్తామని కేంద్రానికి హామీ టీడీపీ ఇచ్చింది. రాష్ట్రంలో మొదటి పెద్ద రిక్రూట్‌మెంట్‌లోనే అక్రమాలకు పాల్పడిందనే ఇంప్రెషన్‌ను బీజేపీ హైకమాండ్ ముందు ఉంచాలని వైసీపీ భావిస్తుండవచ్చు.అందుకే మెగా డీఎస్సీని వదలకుండా పట్టుకుని బీజేపీ దృష్టిలో లోకేశ్ ను పలుచన చేస్తే ఆ ప్రభావం కూటమిపై పడుతుందని వైసీపీ అంచనా వేస్తున్నట్లు అనిపిస్తుంది. రాష్ట్ర దర్యాప్తు సంస్థలపై నమ్మకం లేదని, కేవలం సీబీఐ విచారణ ద్వారానే నిజాలు బయటపడతాయని జగన్ పదే పదే ట్వీట్లు మరియు ప్రెస్ మీట్ల ద్వారా ఒత్తిడి పెంచుతున్నారు. దీని ద్వారా కూటమి భాగస్వామ్య పక్షాల మధ్య, ముఖ్యంగా టీడీపీ-బీజేపీ బంధంలో ఒక రకమైన ఇబ్బందికర వాతావరణాన్ని సృష్టించవచ్చునేది విపక్షాల అంతర్గత అంచనాగా కనిపిస్తోంది. గత వైసీపీ హయాంలో సరైన ఉద్యోగ నోటిఫికేషన్లు రాలేదనే అసంతృప్తి నిరుద్యోగుల్లో ఉందనే విమర్శలను కౌంటర్ చేయడానికి ఈ అంశం ఉపయోగపడుతుందని వైసీపీ భావిస్తోంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం సాధించిన అతిపెద్ద విజయాల్లో ఒకటైన మెగా డీఎస్సీపై 'అక్రమాల మరక' వేయడం ద్వారా మైలేజ్ పొందాలని ప్రతిపక్షం భావిస్తోంది. నిరుద్యోగ యువతలో కూటమి ప్రభుత్వంపై నమ్మకాన్ని సడలించేలా ప్రచారం చేయడం కూడా ఇందులో భాగమే. వైసీపీ చేస్తున్న ఆరోపణలను అధికార టీడీపీ తీవ్రంగా ఖండిస్తోంది. ఇదంతా కేవలం "దుష్ప్రచార వ్యూహం" అని కొట్టిపారేస్తోంది. మరి బీజేపీ దృష్టిలో టీడీపీని పలుచన చేయాలన్న వైసీపీ వ్యూహం ఎంత మేరకు పలుచన చేస్తుందన్నది చూడాలి.

# గ్రామకంఠం భూములపై సీఆర్డీఏ క్లారిటీ..

## మినహాయింపులకు కటాఫ్ తేదీ ఇదే

**విజయవాడ, సెప్టెంబర్ 28, పెన్ పవర్:** ఏపీ రాజధాని అమరావతి పరిధిలోని గ్రామకంఠం మినహాయింపులపై సీఆర్డీఏ శనివారం స్పష్టత ఇచ్చింది. 08-12-2014ను కటాఫ్ తేదీగా నిర్ణయించి.. ఆ తేదీకి ముందే నిర్మాణాలు ఉన్న భూములు, చదరపు గజాల ప్రాతిపదికన రిజిస్ట్రేషన్లు చేసుకున్న ప్లాట్లను నిబంధనల ప్రకారం మినహాయింపునకు పరిశీలన చేసినట్లు తెలిపింది. గ్రామ నివాస ప్రాంతానికి దూరంగా ఉన్న ఖాళీ వ్యవసాయ భూములు, కటాఫ్ తర్వాత రిజిస్ట్రేషన్లు జరిగిన భూములకు మినహాయింపు వర్తించదని సీఆర్డీఏ తెలిపింది. ఇప్పటికే 6,473.72 ఎకరాలను ఎల్‌పీఎస్ నుంచి మినహాయించినట్లు సీఆర్డీఏ తెలిపింది. కమిటీకి వచ్చిన 685 దరఖాస్తులపై క్షేత్రస్థాయి పరిశీలన చేసినట్లు పేర్కొంది. రికార్డులు, శాటిలైట్ చిత్రాలు, రిజిస్ట్రేషన్ ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. తాజా అప్లికేషన్లు, అభ్యంతరాలను జేసీ ఆధ్వర్యంలోని కమిటీ పరిశీలించి ఖరారు చేస్తుందని సీఆర్డీఏ ఓ ప్రకటనలో తెలిపింది. అర్హులైన రైతులకు నిబంధనల ప్రకారం అన్ని ప్రయోజనాలు అందిస్తామని తెలిపింది. విజయవాడలో దశాబ్దాల నాటి ఇళ్ల పట్టాల సమస్యకు ఏపీ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపించింది. పేదల సొంతింటి కలకు భరోసా కల్పించేందుకు రెడీ అయింది. విశాఖలో 28,445 కుటుంబాలకు పట్టాలిచ్చిన తరహాలో ఈనెల 30న విజయవాడలో మరో భారీ కార్యక్రమం చేపట్టనుంది. 24,057 కుటుంబాలకు రూ.9,800 కోట్ల విలువైన భూమిపై క్రమబద్ధీకరణ పట్టాలను సీఎం చంద్రబాబు అందించనున్నారు. ఎన్టీఆర్ హయాంలో ఇచ్చిన పట్టాలకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ పేదల సొంతింటి కలను నెరవేర్చనున్నారు. ఇళ్ల పట్టాల పంపిణీతో ఒక్కో కుటుంబానికి సుమారు రూ.40 లక్షల నుంచి రూ.45 లక్షల వరకు ప్రయోజనం చేకూరనుంది. తమ ఇళ్లకు శాశ్వత హక్కులు కల్పించాలని ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు కోరుతున్నారు. వారి కల సాకారం నేడు సాకారం కానుంది. ఎన్టీఆర్ జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గంలో ఇళ్ల పట్టాల పంపిణీ జరగనుంది. మొత్తం 15 మండలాల్లోని 617 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 29.86 లక్షల చదరపు గజాల స్థలాలపై లబ్ధిదారులకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేయనుంది.

# సచిన్‌తో పోలిక నాకొద్దు.. ఆయన ఒక లెజెండ్: కోహ్లీ

- వెస్టిండీస్‌పై సెంచరీతో చెలరేగిన విరాట్ కోహ్లీ
- క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ రెండు రికార్డులు బద్దలు
- వన్డేల్లో అత్యంత వేగంగా 15వేల పరుగులు పూర్తి చేసిన బ్యాటర్‌గా కోహ్లీ ఘనత
- భారత్ గడ్డపై వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా కొత్త చరిత్ర
- సచిన్‌తో పోలికపై స్పందన.. అతడి స్థానం ఎప్పటికీ ప్రత్యేకం అన్న విరాట్




టీమిండియా స్టార్ బ్యాటర్, రన్ మెషీన్ విరాట్ కోహ్లీ తన పరుగుల దాహాన్ని కొనసాగిస్తున్నాడు. వెస్టిండీస్‌తో నిన్న తిరువనంతపురంలో జరిగిన మొదటి వన్డేలో అద్భుత శతకంతో చెలరేగిన కోహ్లీ, భారత జట్టుకు ఘన విజయాన్ని అందించడమే కాకుండా.. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న రెండు ప్రధాన రికార్డులను బద్దలు కొట్టాడు. ఈ మ్యాచ్‌లో కోహ్లీ కేవలం 88 బంతుల్లోనే 139 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు.ఈ ఇన్నింగ్స్‌లో భాగంగా కోహ్లీ వన్డే క్రికెట్‌లో 15,000 పరుగుల మైలురాయిని అందుకున్న రెండో బ్యాటర్‌గా చరిత్ర సృష్టించాడు. ఇంతకుముందు సచిన్ మాత్రమే ఈ ఘనత సాధించాడు. అయితే, కోహ్లీ కేవలం 303 ఇన్నింగ్స్‌లలోనే ఈ మార్కును చేరగా, సచిన్‌కు దీనికోసం 377 ఇన్నింగ్స్‌లు అవసరమయ్యాయి. అంటే.. సచిన్ కంటే 74 ఇన్నింగ్స్‌లు తక్కువ ఆడి ఈ రికార్డును కోహ్లీ సొంతం చేసుకోవడం విశేషం.ఇదే మ్యాచ్‌లో కోహ్లీ మరో అరుదైన రికార్డును కూడా అధిగమించాడు. భారత గడ్డపై వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా సచిన్ (6,976) పేరిట ఉన్న రికార్డును కోహ్లీ బ్రేక్ చేశాడు. ఈ మ్యాచ్‌తో కోహ్లీ స్వదేశంలో 7,006 పరుగులు పూర్తి చేసి అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఇది కోహ్లీకి వన్డేల్లో 55వ సెంచరీ కాగా, లిస్ట్-ఏ క్రికెట్‌లో 60వ శతకం. ఈ క్రమంలో లిస్ట్-ఏ సెంచరీల విషయంలోనూ సచిన్ రికార్డును సమం చేశాడు.మ్యాచ్ అనంతరం తన రికార్డులు, సచిన్‌తో పోలికలపై కోహ్లీ వినమ్రంగా స్పందించాడు. "నాకు సచిన్ పాజీ ఎప్పటికీ సచిన్ పాజీనే. అతను తన కాలంలో ఆటలో విప్లవాత్మక మార్పులు తెచ్చాడు. అది సంఖ్యలు, పోలికలకు అతీతమైన విషయం. ప్రజలపై అతను చూపిన ప్రభావం ఎప్పటికీ నిలిచిపోతుంది" అని వ్యాఖ్యానించాడు.

# ఆసియా క్రీడలు: వర్షంతో మ్యాచ్ రద్దు.. నేరుగా సెమీస్‌కు టీమిండియా

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆసియా క్రీడల్లో భారత్, ఆఫ్ఘనిస్థాన్ జట్ల మధ్య జరగాల్సిన రెండో క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. దీంతో ఐసీసీ ర్యాంకింగ్స్‌లో మెరుగైన స్థానంలో ఉన్న టీమిండియా నేరుగా సెమీఫైనల్స్‌కు అర్హత సాధించింది. కరోగి స్పోర్ట్స్ పార్క్‌లో ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో టాస్ కూడా వేయకుండానే మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు.ఉదయం 5:30 గంటలకు జరగాల్సిన పాకిస్థాన్-హాంకాంగ్ తొలి క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ కూడా ఇదే కారణంతో రద్దయింది. ఆ మ్యాచ్‌లోనూ అధిక ర్యాంకింగ్ ఆధారంగా పాకిస్థాన్ సెమీస్‌కు చేరుకుంది. ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో భారత్ నంబర్ 1 స్థానంలో ఉండగా.. ఆఫ్ఘనిస్థాన్ 10వ స్థానంలో ఉంది. మరోవైపు పాకిస్థాన్ 6వ ర్యాంకులో, హాంకాంగ్ 24వ ర్యాంకులో కొనసాగుతున్నాయి. ఈ నిబంధనల ప్రకారమే భారత్, పాక్ జట్లు ముందంజ వేశాయి.సెమీఫైనల్లో శ్రీలంక, నేపాల్ మధ్య జరిగే మూడో క్వార్టర్ ఫైనల్ విజేతతో భారత్ తలపడుతుంది. మరో సెమీస్‌లో బంగ్లాదేశ్, మలేషియా మధ్య జరిగే నాలుగో క్వార్టర్ ఫైనల్ విజేతతో పాకిస్థాన్ పోటీ పడుతుంది. మిగిలిన క్వార్టర్ ఫైనల్స్ మంగళవారం, సెమీఫైనల్స్ గురువారం జరగనున్నాయి.



# భారత జట్టులో నో ఛాన్స్.. రెస్టాఫ్ ఇండియా కెప్టెన్ రిషబ్.. శ్రీనగర్ ఫ్లైట్ ఎక్కిన పంత్ మావా!

**హైదరాబాద్ పెన్ పవర్:** రాబోయే ఇరానీ కప్ 2026-27 కోసం రెస్టాఫ్ ఇండియా కెప్టెన్ రిషబ్ పంత్ ఈరోజు (సోమవారం, సెప్టెంబర్ 28) న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి శ్రీనగర్‌కు బయలుదేరారు. రంజీ ట్రోఫీ ఛాంపియన్స్ గా నిలిచిన జమ్ము అండ్ కశ్మీర్‌తో జరగనున్న ఐదు రోజుల ఫస్ట్-క్లాస్ మ్యాచ్‌లో రెస్టాఫ్ ఇండియా జట్టుకు పంత్ నాయకత్వం వహించనున్నారు. ఈ మ్యాచ్ అక్టోబర్ 1 (గురువారం) నుంచి ప్రారంభంకానుంది. భారత జట్టు త్వరలో ఆడబోయే న్యూజిలాండ్ టెస్ట్ సిరీస్‌కు సన్నద్ధమవుతున్న తరుణంలో, ఈ ఐదు రోజుల మ్యాచ్ రిషబ్ పంత్‌కు రెడ్-బాల్ క్రికెట్‌లో తగినంత రిథమ్, మ్యాచ్ ప్రాక్టీస్‌ను అందించనుంది.




**జమ్ము అండ్ కశ్మీర్ తొలి ప్రదర్శన:**
ఈ ప్రతిష్టాత్మక దేశీయ ఫస్ట్-క్లాస్ టోర్నమెంట్‌లో జమ్ము అండ్ కశ్మీర్ జట్టు అడుగుపెట్టడం ఇదే మొదటిసారి కావడం విశేషం. కాగా తొలిసారి ఆడబోతున్న ఇరానీ కప్ 2026-27ని సొంతం చేసుకోవాలని జమ్ము టీమ్ ప్లాన్ చేస్తుండగా.. పంత్ తనదైన వ్యూహాలతో బరిలోకి దిగబోతున్నాడు. మరోవైపు, భారత క్రికెట్ నియంత్రణ మండలి ( సెప్టెంబర్ 16 నాడు 15 మంది సభ్యులతో కూడిన రెస్టాఫ్ ఇండియా జట్టును ప్రకటించింది. వెన్నునొప్పి గాయం నుంచి కోలుకుంటున్న ఆకాశ్ దీప్ ఫిట్‌నెస్ క్లియరెన్స్‌కు లోబడి జట్టులో చోటు దక్కించుకున్నారు.

**ఇరానీ కప్ 2026 మ్యాచ్ వివరాలు:**
మ్యాచ్: జమ్ము & కశ్మీర్ జం రెస్టాఫ్ ఇండియా, ఇరానీ కప్ 2026-27.
తేదీ: గురువారం, అక్టోబర్ 1 నుండి సోమవారం, అక్టోబర్ 5, 2026 వరకు.
వేదిక: శ్రీనగర్, జమ్ము & కశ్మీర్.
ఎడిషన్: 63వది.
రెస్టాఫ్ ఇండియా కెప్టెన్: రిషబ్ పంత్.
రెస్టాఫ్ ఇండియా వైస్ కెప్టెన్: సర్ఫరాజ్ ఖాన్.
జమ్ము & కశ్మీర్ కెప్టెన్: పరాస్ డోగ్రా.

**రెస్టాఫ్ ఇండియా జట్టు:**
రిషబ్ పంత్ (కెప్టెన్‌లి/వికెట్ కీపర్), సనత్ సాంగ్వాన్, శిఖర్ మోహన్, సుదీప్ ఘరామి, సర్ఫరాజ్ ఖాన్ (వైస్ కెప్టెన్), స్మరన్ రవిచంద్రన్, మానవ్ సుతార్, శరన్ష్ జైన్, ఆకాష్ దీప్‌లి, ముఖేష్ కుమార్, ముఖేష్ చౌదరి, ఆర్యన్ జుయల్ (ఔఖ), ఆర్యన్ పాండే, అనుకుల్ రాయ్, ఆయుష్ దోసెజా

# నెట్ వర్త్ లిస్ట్ లో లేకుంటే ఏంటి?.. మంచి మనసుతోనే..



రెబల్ స్టార్ ప్రభాస్ పేరు పెద్ద పెద్ద నెట్ వర్త్ లిస్టుల్లో కనిపించకపోవచ్చు. ఆయన సంపాదన ఎంత అనేది కూడా బయట ప్రపంచానికి పూర్తిగా తెలియకపోవచ్చు. కానీ మంచి పనులు చేసే విషయంలో మాత్రం ప్రభాస్ ఎప్పుడూ ముందే ఉంటారు. సంపాదించిన దాంట్లో కొంత భాగాన్ని అవసరంలో ఉన్నవారికి అందిస్తూ తన మంచి మనసును చాటుకుంటున్నారు.

సినిమాల పరంగా ప్రభాస్ రేంజ్ ఏంటో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. బాహుబలి తర్వాత ఆయన రేంజ్ పూర్తిగా మారిపోయింది. వరుసగా పాన్ ఇండియా సినిమాలు చేస్తూ దేశవ్యాప్తంగా భారీ మార్కెట్ ను సొంతం చేసుకున్నారు. ఒక్కో సినిమాకు వందల కోట్ల రెమ్యూనరేషన్ తీసుకుంటున్నారనే వార్తలు కూడా చాలాకాలంగా వినిపిస్తున్నాయి.అయితే ఒక నటుడి రెమ్యూనరేషన్, నెట్ వర్త్ రెండూ ఒకటి కాదు. సినిమాల ద్వారా వచ్చిన డబ్బులో టాక్సులు, ఖర్చులు, పెట్టుబడులు, కుటుంబ బాధ్యతలు ఇలా ఎన్నో ఉంటాయి. అందుకే బయట కనిపించే లెక్కలతో ఒక స్టార్ అసలు సంపదను అంచనా వేయడం అంత ఈజీ కాదు. ప్రభాస్ విషయంలో మరో విషయం ఎక్కువగా కనిపిస్తుంది. ఆయన చేసే సేవా కార్యక్రమాలు. ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు భారీ మొత్తాల్లో విరాళాలు అందించారు. తెలుగు రాష్ట్రాల్లో వరదల సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్స్ కు సాయం చేశారు.కేరళలో వయనాడ్ విపత్తు సమయంలో కూడా బాధితుల కోసం విరాళం ఇచ్చారు. కరోనా సమయంలోనూ ప్రభాస్ భారీ మొత్తంలో ఆర్థిక సాయం చేశారు. కేంద్రంతో పాటు తెలుగు రాష్ట్రాల సహాయ నిధులకు విరాళాలు అందించారు. ఆ సమయంలో సినిమా కార్మికులు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు కూడా అండగా నిలిచారు. కరోనా క్రైసిస్ ఛారిటీకి సాయం చేశారు.సినిమా రంగానికి మాత్రమే కాకుండా పర్సనల్ గా కూడా అవసరంలో ఉన్నవారికి ప్రభాస్ సాయం చేసిన సందర్భాలు ఉన్నాయి. అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న వారికి వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సాయం చేసినట్లు పలు సందర్భాల్లో వార్తలు వచ్చాయి. పర్యావరణం విషయంలో కూడా ప్రభాస్ తన వంతు బాధ్యత తీసుకున్నారు. హైదరాబాద్ సమీపంలోని కాజిపల్లి అర్బన్ ఫారెస్ట్ ప్రాంతాన్ని దత్తత తీసుకుని దాని అభివృద్ధికి కోపరేట్ చేశారు. పచ్చదనం పెంచే కార్యక్రమాల్లోనూ భాగమయ్యారు.ప్రభాస్ చేసే ప్రతి సాయం పెద్దగా ప్రచారంలోకి రావాలని ఆయన కోరుకోరనే పేరుంది. కొన్ని సందర్భాల్లో ఆయన చేసిన సహాయం బయటకు వచ్చిన తర్వాతే అభిమానులకు విషయం తెలుస్తుంది. అందుకే ప్రభాస్ అభిమానులు ఆయనను స్క్రీన్ పై మాత్రమే కాదు.. నిజ జీవితంలో కూడా బాహుబలిగా చూస్తుంటారు. నెట్ వర్త్ లిస్టులో పేరు ఉందా లేదా అనేది పక్కన పెడితే.. సంపాదనలో కొంత భాగాన్ని అవసరంలో ఉన్నవారికి ఇవ్వడం, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడం కూడా ఒక వ్యక్తి వాల్యూను చూపిస్తుంది. అందుకే నెట్ వర్త్ లిస్టుల్లో పేరు లేకపోయినా.. మంచి పనులతో మాత్రం ప్రభాస్ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు.





Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers, Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 1-17-1, Badeti Ramana Street, Near Mla House, 30th Word, Thadepalligudem , Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2834, E-Mail : Editorpenpower@Gmail.Com, Mobile: 9059465965